


TELANGANA VANI TELUGU DAILY
R N I No. APTEL/2012/53127

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక




సంపుటి: 16 | సంచిక : 96 | ఆదివారం 02. 8. 2026 | ఎడిటర్: జేరిపోతుల సంపత్ | కరీంనగర్ | పేజీలు 8 | వెల: 5.00



# ఉత్తర తెలంగాణ రైతులకు గరిష్టంగా సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

## రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

- గోదావరి నదిపై నిర్మితమైన వివిధ ప్రాజెక్టులను పరిశీలిస్తూ నీటి లభ్యత,
- ప్రవాహ పరిస్థితులను సమగ్రంగా అధ్యయనం చేస్తున్నాం
- మెజారిటీ పనులు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పూర్తి
- కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్మించిన ప్రాజెక్టులు దశాబ్దాలుగా రైతులకు సాగునీరు అందిస్తున్నాం
- గత ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులోని మూడు బ్యారేజీలు దెబ్బతిన్నాయి
- జాతీయ ఆనకట్టల భద్రతా సంస్థ (ఎన్‌డీఎస్‌ఏ) మూడు బ్యారేజీల్లో నీటిని నిల్వ చేయవద్దని చెప్పింది

హైదరాబాద్ తెలంగాణ వాణి)

ఉత్తర తెలంగాణ రైతులకు గరిష్టంగా సాగునీరు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, అందుకు గోదావరి నదిపై నిర్మితమైన వివిధ ప్రాజెక్టులను పరిశీలిస్తూ నీటి లభ్యత, ప్రవాహ పరిస్థితులను సమగ్రంగా అధ్యయనం చేస్తున్నామని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం అంతర్గాం మండలంలోని ఎల్లంపల్లి రిజర్వాయర్‌ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. 1963లో శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు అప్పటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ శంకుస్థాపన చేశారని, 1959లో కడెం ప్రాజెక్టుకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే శంకుస్థాపన జరిగిందన్నారు. 2004 జూలై 28న దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ఎల్లంపల్లి ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు.

# రూ.4.5 లక్షల కోట్లకు కేంద్ర కేబినెట్ ఆమోదం



### పీఎం కిసాన్‌కు రూ.3.15 లక్షల కోట్లు..

### సూర్య సరోవర్ యోజనకు రూ.5,070 కోట్లు

### కొత్త పథకాలు, మౌలిక వసతుల ప్రాజెక్టులకు గ్రీన్‌సిగ్నల్

దేశవ్యాప్తంగా వివిధ సంక్షేమ, మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర కేబినెట్ భారీగా నిధులు కేటాయించింది. మొత్తం రూ.4,50,988 కోట్ల విలువైన పథకాలు, ప్రాజెక్టులకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపినట్లు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. కేబినెట్ నిర్ణయాల ప్రకారం ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకానికి 2026-2030 కాలానికి రూ.3,15,614 కోట్లు కేటాయించారు.

## తెలంగాణ పోలీస్ రిక్రూట్‌మెంట్.. ఆన్‌లైన్ దరఖాస్తు తేదీలు ఖరారు

- ఆగస్టు 19 నుంచి సెప్టెంబర్ 9 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరణ
- 7,437 పోస్టుల భర్తీ కోసం టీఎస్‌ఎల్‌పీఆర్‌బీ బుధవారం నోటిఫికేషన్‌లు జారీ
- పోలీస్, స్పెషల్ ప్రొటెక్షన్ లపోస్టులే దాదాపు 7 వేల వరకు ఉన్నాయి.



## వచ్చే ఎన్నికల్లో 50 శాతంపైగా జెన్‌జీలు ఓట్లు వేయబోతున్నారు

- యువతరం కొత్త తరహాలో ఢిల్లీలో కదం తొక్కింది
- బీఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్
- ప్రధాని మోదీ ఎవరితో పెట్టుకోవద్దో వారితోనే పెట్టుకున్నారు
- "వాట్సాప్ అంకుల్స్.. ఇన్‌స్టా పిల్లల్లో ఎవరు గెలిచారో చూశాం.
- అర్ధరాత్రి ప్రధాని మోదీ ఇన్‌స్టాగ్రామ్‌లో వీడియో పోస్టు చేశారు
- సోషల్ మీడియా లేకపోతే జవాబుదారీతనం వచ్చేది కాదు.
- వచ్చే ఎన్నికల్లో 50 శాతంపైగా జెన్‌జీలు ఓట్లు వేయబోతున్నారు.
- 18 నుంచి 24 ఏళ్ల మధ్య పిల్లలు పేపర్లు, టీవీలు చూడటం లేదు

# స్వర్ణాంధ్ర విజన్‌కు ఇదొక శుభదినం

## దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ

- భోగాపురంలో నిర్మించిన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయాన్ని జాతికి అంకితం
- రూ.18వేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- ఒకేసారి 13వేల మంది గిరిజన మహిళల నృత్యం నిజంగా అద్భుతం
- చంద్రబాబు విజన్‌కు హృదయపూర్వక అభినందనలు.
- ఉత్తరాంధ్ర అభివృద్ధికి కొత్త రన్‌వేగా, ఆంధ్రా యువత ఉజ్వల భవిష్యత్తుకు
- అయోధ్యలో ఎయిర్‌పోర్టుకు వాల్మీకి పేరు, పంజాబ్‌లో సంత్ రవిదాస్ పేరు పెట్టాం.
- భోగాపురం ఎయిర్‌పోర్టుకు అల్లూరి సీతారామరాజు పేరు పెట్టాం.
- 2014కు ముందు మన దేశంలో 74 విమానాశ్రయాలే ఉండేవి.
- మేం వచ్చాక 12 ఏళ్లలో 166 విమానాశ్రయాలు వచ్చాయి.



## అత్యవసర చికిత్స కోసం హైదరాబాద్ మెట్రోలో అవయవాల తరలింపు



హైదరాబాద్ తెలంగాణ వాణి)

అత్యవసర వైద్య చికిత్స కోసం అవయవాలు తరలించేందుకు హైదరాబాద్ మెట్రో అధికారులు గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేశారు. గచ్చిబౌలి కేర్ ఆస్పత్రి నుంచి సికింద్రాబాద్ కిమ్స్‌కు గుండె, ఊపిరితిత్తుల్ని తరలించేందుకు సహకరించారు. వైద్యులు 14 కి.మీ దూరంలోని కిమ్స్‌కు కేవలం 25 నిమిషాల్లో వాటిని విజయవంతంగా చేర్చారు. అత్యవసర ఆరోగ్య కార్యక్రమాల కోసం మెట్రో మద్దతిస్తుందని ఈ సందర్భంగా అధికారులు వెల్లడించారు. ప్రాణాలు కాపాడే వైద్య చర్యలకూ తమ వంతు సహకారం ఉంటుందన్నారు.

## ఈ20 పెట్రోల్‌ను బలవంతంగా రుద్దొద్దు

- ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్
- ఈ20 మిశ్రమ పెట్రోల్ ధరలను తగ్గించాలి
- మిశ్రమ ఇంధనానికి సంబంధించి ప్రధానికి వినతి పత్రాలు ఇచ్చేందుకు పాదయాత్ర చేపడతా
- ఇక్కడ ఉమ్మివేసి.. విదేశాల్లో పరిశుభ్రంగా ఉంటారా..?



## తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖకు రికార్డు స్థాయిలో ఆదాయం

- గత నెలలో జీఎస్టీ, వ్యాట్, ప్రొఫెషనల్ ట్యాక్స్ కలిపి రూ.7,865 కోట్లు వసూలు
- ఇది రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ చరిత్రలోనే అత్యధిక ఆదాయం.
- గతేడాది జులైతో పోలిస్తే 19శాతం వృద్ధి ఉన్నట్లు అధికారులు వెల్లడి
- రాష్ట్ర వ్యాప్తంగా జీఎస్టీ వసూళ్లు రూ.5,819 కోట్లు వసూలయ్యాయి.
- జీఎస్టీ వృద్ధి రేటులో హరియాణా తర్వాత రెండో స్థానంలో తెలంగాణ

## విద్యార్థుల ముసుగులో అసాంఘిక శక్తుల దాడి

- మా సంగతేంటంటూ పోలీసుల కుటుంబాల ఆవేదన
- తమకు న్యాయం చేయాలని పలువురు డిమాండ్



4

## లక్ష డాలర్లు

- ఓపీటీ వీసాపై లక్ష డాలర్ల ఫీజుకు ట్రంప్ సర్కారు కసరత్తు




అమెరికాలో చదువుతున్న అంతర్జాతీయ విద్యార్థులకు ట్రంప్ ప్రభుత్వం భారీ షాక్ ఇచ్చే దిశగా అడుగులు వేస్తోంది. అమెరికా విశ్వవిద్యాలయాల్లో విద్య పూర్తి చేసిన తర్వాత అక్కడే ఉద్యోగం చేయాలనుకునే విదేశీ విద్యార్థులపై లక్ష డాలర్ల వరకు ఫీజు విధించే ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్లు సమాచారం.

## సెప్టెంబర్‌లో బ్రిక్స్ సదస్సు

- భారత్ ఆతిథ్యంలో సమావేశాలు.. జిన్‌పింగ్ హాజరుపై ఆసక్తి
- గల్వాన్ ఘటన తర్వాత తొలి భారత పర్యటనకు అవకాశం..
- అధికారిక ప్రకటన కోసం వెయిటింగ్



## అనుమతి లేని సభలు, ర్యాలీలపై కఠిన చర్యలు ఎస్పీ సునిత రెడ్డి

వనపర్తి, ఆగస్టు 1 (తెలంగాణ వాణి):



జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఆగస్టు 1 నుంచి 31 వరకు 30 పోలీస్ యాక్ట్-1861 అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి తెలిపారు. ఈ కాలంలో పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు, ర్యాలీలు, బహిరంగ సభలు, ఊరేగింపులు నిర్వహించరాదని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ప్రజలు పోలీసులకు సహకరించి ప్రశాంత వాతావరణాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

## కళాశాలలో గోరింటాకు సంబరాలు




చౌటుప్పల్, ఆగస్టు 1 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)

చౌటుప్పల్ మున్సిపల్ పట్టణ కేంద్రంలో శ్రీ గాయత్రీ జూనియర్ కళాశాలలో శనివారం శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని విద్యార్థినుల కోసం గోరింటాకు సంబరాలు కళాశాల ఆవరణలో ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు రంగురంగుల సాంప్రదాయ దుస్తుల్లో పాల్గొని చేతులకు అందమైన గోరింటాకు అలంకరించుకుని తెలుగు సంస్కృతి, సంప్రదాయాలతో కళాశాల ప్రాంగణం పండుగ వాతావరణంతో కళకళలాడింది. కళాశాలను పూల మాలలతో అలంకరించారు , విద్యార్థినులందరూ ఒకరికొకరు చేతులకు అందమైన డిజైన్లతో గోరింటాకు పెట్టుకుని సందడి చేశారు. ఆట, పాటలు, నృత్యాలతో కళాశాల ప్రాంగణంలో పండగ వాతావరణాన్ని నింపారు. అబ్బాయిలకు క్రికెట్ పోటీలు నిర్వహించారు. కళాశాల ఛైర్మన్ బండారు మయూర్ రెడ్డి ,కరస్పాండెంట్ భీమిడి సుభాష్ రెడ్డి, ప్రిన్సిపల్ మారగోని దయాకర్ , అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని,విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## అమీన్‌పూర్‌లో బీజేపీ ఎస్ఐఆర్ అభియాన్



అమీన్‌పూర్, ఆగస్టు 1 (తెలంగాణ వాణి):

ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలో బీజేపీ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి సమీక్ష నిర్వహించారు. బాలాజీనగర్, జయలక్ష్మి నగర్, రాఘవేంద్ర కాలనీ, సాయి కాలనీ ప్రాంతాల్లో ఎస్ఐఆర్ పురోగతిని పరిశీలించి, బూత్ అధ్యక్షులు, దీూూ-2లు, దీూూలు సమన్వయంతో పనిచేసి అర్హులైన ప్రతి ఓటరికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎల్లమ్మ తల్లి ఆలయ ఉత్సవాల్లో బీఆర్ఎస్ నేత శంభీపూర్ కృష్ణ



కుత్బుల్లాపూర్, ఆగస్టు 1 (తెలంగాణ వాణి):

దుండిగల్ తండా-2లోని శ్రీ ఎల్లమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవాల్లో బీఆర్ఎస్ నాయకుడు శంభీపూర్ కృష్ణ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ ఉత్సవాలు ప్రజల ఐక్యత, ఆధ్యాత్మిక విలువలకు ప్రతీకగా నిలుస్తాయని, భక్తిశ్రద్ధలతో నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ కోర్ర శంకర్ నాయక్, వార్డు ప్రెసిడెంట్ కోర్ర అమర్ సింగ్ నాయక్, నాయకులు రవీందర్ నాయక్, ఎల్ శంకర్ నాయక్, ప్రవీణ్ నాయక్ హనుమంతు నాయక్, ప్రేమ్ సింగ్ నాయక్, విజయ నాయక్, సోము నాయక్, మదన్ నాయక్, నరేందర్ నాయక్, అమర్ సింగ్ నాయక్, కుమార్ నాయక్, శివా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గొర్రెల పెంపకందారుల యూనియన్ అధ్యక్షుడిగా భాషవేణి మల్లేశం యాదవ్

కరీంనగర్, ఆగస్టు 1 (తెలంగాణ వాణి):



కరీంనగర్ జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార యూనియన్ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. అధ్యక్షుడిగా భాషవేణి మల్లేశం యాదవ్, ఉపాధ్యక్షుడిగా చిగుర్ల శ్రీనివాస్ కురుమ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి జలాలోద్దీన్ అక్బర్ తెలిపారు. జిల్లాల పునర్విభజన తర్వాత రాష్ట్రంలో యూనియన్ ఎన్నికలు పూర్తయిన తొలి జిల్లాగా కరీంనగర్ నిలిచిందన్నారు. నూతన అధ్యక్షుడు మల్లేశం యాదవ్ గొర్రెల పెంపకందారుల సంక్షేమానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో సహకార శాఖ అధికారులు, సభ్యులు పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ పంటల సాగును విస్తరించాలి : కలెక్టర్ చిత్రా మిశ్రా

- ప్రత్యేక కార్యాచరణ అవసరం
- రైతులను చైతన్య పరచడంలో

**అధికారులు సమన్వయంతో పనిచేయాలి**

కరీంనగర్:ఆగస్టు 01 (తెలంగాణ వాణి ప్రతినిది)

జిల్లాలో తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి,ప్రత్యా మ్నాయ పంటల విస్తరణకు ప్రత్యేక కార్యాచరణ చేప ట్టాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. శనివారం రాత్రి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఎంపీడీ వోలు,తహసీల్దార్లు,వ్యవ సాయ, ఉద్యానవన శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు.వ్యవసాయ,ఉద్యానవన శాఖ అధికారులు, ఎంపీడీవోలు,తహసీల్దార్లు సమన్వయంతో పనిచేసి ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులను ఒప్పించా లని సూచించారు.స్థానిక ప్రజాప్రతినిధుల సహకారం తో గ్రామాల వారీగా అవగా హన కార్యక్రమాలు నిర్వ హించి,తక్కువ నీటితో అధిక లాభదాయకమైన పంటల సాగుపై రైతులను ప్రోత్సహించాలని తెలి పారు.ప్రతి




మండలంలో గత ఏడాది సాగైన పంటలు,ఈ ఏడాది సాగు ప్రతిపాదనలు, ఆరుతడి పంటల విస్తీర్ణంపై మండలాల వారీగా సమీక్ష నిర్వహించారు.కందులు, పెసలు,సన్‌ఫ్లవర్,కూరగాయలు,పూల సాగు,పప్పు ధాన్యాలు,పండ్ల తోటలు, ఆయిల్‌పామ్ వంటి ప్రత్యా మ్నాయ పంటల సాగును పెంచేలా రైతులకు విస్తృతం గా అవగాహన కల్పించాల ని ఆదేశించారు.ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యా ల సాధనకు వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారు లు క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేయాలని కలెక్టర్



సూచించారు.గ్రామాల వారీగా ఆరుతడి,ప్రత్యా మ్నాయ,సేంద్రియ పంటల సాగుపై కార్యాచరణ ప్రణా ళిక రూపొందించి అమలు చేయాలని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా అన్ని శాఖలు సమన్వయంతో ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే ,శ్రీనివాస్ రెడ్డి,జిల్లా వ్యవసాయ అధికారి భాగ్య లక్ష్మి,డీఆర్‌డీఓ,జడ్పీ డిప్యూటీ సీఈవో పవన్ కుమార్,ఏడీఏలు,మండల వ్యవసాయ అధికారులు, ఎంపీడీవోలు,ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సంగెం పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన వరంగల్ సిపి ఎన్.శ్వేత

హనుమకొండ:ఆగస్టు 01 (తెలంగాణ వాణి ప్రతినిది)

ఈస్ట్ జోన్ పరిధి లోని సంగెం పోలీస్ స్టేషన్‌ను శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సంగెం పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్,మామునూర్ ఏసీపీ వెంకటేష్,పర్వతగిరి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజ గోపాల్,సంగెం ఎస్ఐ వంశీ కృష్ణ మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ కమిషన ర్ సాయుధ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరిం చారు.తదనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మామిడి మొక్కను నాటి, స్టేషన్ పరిసరాలను పరిశీలించా రు.అలాగే స్టేషన్ సిబ్బందికి వ్యక్తిగతంగా మంజూరైన కిట్‌లను (పోలీస్ శాఖ అందజేసిన సామగ్రి),స్టేషన్ రికార్డులు,స్టోర్ గదులను తనిఖీ చేశారు.పోలీస్ స్టేషన్ సిబ్బందితో సమావే శమై శాఖాపరమైన అంశాలు,సమస్యలను అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదవుతున్న నేరాల స్వభావం,పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతి,రౌడీ షీటర్లు,హిస్టరీ షీటర్ల కదలికలు,విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ తదితర అంశాల పై స్టేషన్



ఎస్ఐను అడిగి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారు,బాధితుల తో మర్యాద పూర్వకంగా, మానవీయ దృక్పథంతో వ్యవహరించాలని సూచిం చారు.వారి సమస్యలను పూర్తిగా తెలుసుకుని, చట్టబద్ధంగా,త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజల్లో పోలీస్ శాఖపై నమ్మకం,భద్రత,భరోసా పెంపొందేలా ప్రతి పోలీసు అధికారి బాధ్యతాయు తంగా వ్యవహరించాలని సూచించారు.కమ్యూనిటీ పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇస్తూ ప్రజలతో సత్సంబం ధాలు కొనసాగించాలని, విధుల నిర్వహణలో ఎట్టి పరిస్థితుల్లోనూ అవినీతికి తావు ఉండకూడదని, పారదర్శకత,జవాబుదారీ తనంతో విధులు నిర్వర్తిం చాలని సూచించారు.అలాగే డయల్-100 కాల్స్ పై వెంటనే స్పందించి,సంఘ టన స్థలానికి త్వరగా చేరు కొని బాధితులకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు .సిబ్బందికి వ్యక్తిగతంగా లేదా విధుల నిర్వహణలో ఏవైనా సమస్యలు ఉంటే ఎప్పు డైనా తన దృష్టికి తీసుకురా వాలని పోలీస్ కమిషనర్ సూచించారు.ఈ తనిఖీలో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, మామునూర్ ఏసీపీ వెంకటేష్,పర్వతగిరి సీఐ రాజగోపాల్,సంగెం,పర్వత గిరి,ఐనవోలు ఎస్ఐలు వంశీ కృష్ణ,ప్రవీణ్,అశోక్ కుమార్,అలాగే పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆగష్టు 7న బెంగళూరులో జరిగే ఓబీసీ 11వ మహాసభను విజయవంతం చేద్దాం

కరీంనగర్ టౌన్:ఆగస్టు 01 (తెలంగాణ వాణి)

కరీంనగర్ పట్టణం లోని దుర్శేడ్ గ్రామంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యం లో గ్రామపంచాయతీ కార్యాలయంల ముందు బీసీ మహిళ సంఘం జిల్లా అధ్యక్షురాలు దేవరకొండ సంతోషి లక్ష్మి మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిని తిరుపతి,బుర్ర హరీష్ గౌడ్,ఆరవ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కపిల్ మాధవ్,జిల్లా బీసీ సంఘం నాయకులు రాచ మల్ల రాజు దొగ్గలి శ్రీధర్ కలసి ఆగస్టు 7న హలో బీసీ ఛలో బెంగుళూరులో జరిగే అఖిలభారత జాతీయ ఓబీసీ 11వ మహాసభలను విజయవంతం చేయాలని గోడ పత్రికలను ఆవిష్కరిం చారు.అనంతరం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిని తిరుపతి మాట్లాడుతూ ఆగస్టు 7న కర్ణాటక రాష్ట్రం లోని బెంగళూరులో నిర్వ హించే అఖిలభారత జాతీ య ఓబీసీ 11వ మహా సభ కు దేశవ్యాప్తంగా వేలాది మంది ఓబీసీ ప్రతినిధులు హాజరవుతున్న సభకు దేశవ్యాప్తంగా బీసీ కుల గణన చేసి జనాభా దామా షా ప్రకారం బీసీ రిజర్వేషన్లు పెంచాలని



బీసీలకు 50% రాజకీయ రిజర్వేషన్లను కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని సాయిని తిరుపతి డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం ముఖ్యంగా రేపు జరగబోయే వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లో డిలిమిటేషన్,మహిళా బిల్లును పార్లమెంటులో ఆమోదించుకోవాలని చూస్తోందని దాన్ని ప్రతిపక్ష పార్టీలు పార్లమెంట్లో వ్యతిరేకించి ఆమోదించ కుండా అడ్డుకోవాలని సూచించారు. డిలిమిటేషన్, మహిళా బిల్లు వల్ల బీసీలకు ఎలాంటి రాజకీయ ప్రయో జనం ఉండదని ఆవేదన వ్యక్తం చేశారు.దాని వల్ల అగ్ర కులాల రాజకీయ ప్రయోజనాల కోసమే మహిళా బిల్లు,డిలిమిటేష న్ బిల్లును కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తీసుకొా స్తుందని అన్నారు.ఈ బిల్లుతో దేశవ్యాప్తంగా ఓబీసీలకు ఎటువంటి న్యాయం జరగదని తేల్చి చెప్పారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షు లు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఉద్యమిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరిం చారు.బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఆగస్టు 7న కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరులో జరిగే అఖిలభారత జాతీయ ఓబిసి 11వ మహాసభలను కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా, నియోజకవర్గ,మండల, గ్రామ నాయకులతో పాటు మహిళా నాయకురాళ్ళు పెద్ద ఎత్తున తరలి వచ్చి ఓబీసీ మహా సభలను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో దుర్శేడ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్

కరీంనగర్: ఆగస్టు 01 (తెలంగాణ వాణి)

గౌరవెల్లి ప్రాజెక్టుతో పాటు పాలమూరు-రంగారెడ్డి,సీతమ్మ సాగర్ ప్రాజెక్టులకు గతంలో మంజూరైన పర్యావరణ అనుమతులను కొనసా గిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పట్ల రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ని ఆయన నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ,తెలంగాణ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభు త్వంతో సంప్రదింపులు జరుపుతూ,అభిషేక్ సింగ్వి లాంటి మంచి న్యాయవాదు లను నియమించి సుప్రీం కోర్టులో న్యాయపరంగా సమర్థవంతంగా పోరాడిన ఫలితంగానే ఈ తీర్పు వచ్చిందన్నారు.గౌరవెల్లి, పాలమూరు-రంగారెడ్డి, సీతమ్మ సాగర్ వంటి కీలక సాగునీటి ప్రాజెక్టులకు ఈ తీర్పు కొత్త ఊపునిస్తుందని



పేర్కొన్నారు.ఈ ప్రాజెక్టులు పూర్తయితే లక్షల ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు తాగునీటి అవసరా లు కూడా తీరనున్నాయని, రైతులకు,గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఇవి ఎంతో దోహదపడతాయని మంత్రి తెలిపారు.తెలంగాణ హక్కులను పరిరక్షించడం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న చొరవ, ప్రభుత్వం చేసిన న్యాయ పోరాటం రాష్ట్ర ప్రయోజనా లను కాపాడిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందిం చారు.

## అంగన్వాడి టీచర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

కరీంనగర్:ఆగస్టు 01 (తెలంగాణ వాణి)

కరీంనగర్ జిల్లాలోని పలు ఐసిడిఎస్ ప్రాజెక్టుల పరిధిలో ఖాళీగా ఉన్న 60 అంగన్వాడీ టీచర్ పోస్టుల భర్తీకి ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్న ట్లు జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి ఒక ప్రకటన లో తెలిపారు. గంగాధర ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో 20,హుజురాబాద్ లో 16,కరీంనగర్ రూరల్ పరిధిలో 16,కరీంనగర్ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలో 8 అంగన్వాడి టీచర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసినట్లు తెలిపారు.ఈ నెల 15వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు దరఖాస్తులు ఆన్లైన్లో మాత్రమే స్వీకరించ నున్నట్లు తెలిపారు.ఇంట ర్మీడియట్ అర్హత ఉన్న మహిళలు మాత్రమే పోస్టులకు అర్హులని,అభ్యర్థి సంబంధిత అంగన్వాడి కేంద్రం పరిధిలోని గ్రామ పంచాయతీ, పట్టణాలు, నగరంలో అయితే వార్డు/ డివిజన్ లో స్థానికురాలు అయి ఉండాలని తెలిపారు. 01.07.2026 నాటికి 18 నుండి 35 సంవత్సరాలు లోపు మహిళలు అర్హులని తెలిపారు.ఖాళీల వివరాలు, ఎంపిక ప్రక్రియ,రిజర్వేషన్ తదితర వివరాల కోసం **https://wdcw.tg.nic.in** వెబ్ సైట్ ను సంద ర్శించా లని,ఈ వెబ్సైట్ ద్వారానే దరఖాస్తులు సమర్పించా లని తెలిపారు.

# నిలిచి గెలిస్తేనే ఘనత

- ఆత్మహత్యల నివారణ సామాజిక బాధ్యత డిసిపి సరిత
- ఆంధ్రప్రదేశ్ కు విస్తరించిన ఆరోగ్య మిత్ర కార్యక్రమాలు

విజయవాడ ఆగస్టు 01 (తెలంగాణ వాణి)

జీవితం జీవించడానికే,ఆత్మహ త్యలకు పాల్పడవద్ద ని,కష్టాలు ఎదురై నప్పుడు ధైర్యంతో ఎదుర్కొని ముందుకు సాగాలని,వైఫ ల్యాలను వెక్కిరించి అఘా యిత్యాల ఆలోచనను మానుకొని ఆత్మస్థైర్యంతో ముందుకు సాగిన మనిషి పరిపూర్ణుడు అవుతాడని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విజయ వాడ పోలీస్ కమిషనరేట్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కేజీవి.సరిత పిలుపు నిచ్చారు.శనివారం నాడు ఆంధ్రప్రదేశ్ లోని విజయ వాడ పోలీస్ కమిషనరేట్ లో ఆత్మహత్యల నివారణ కమిటీ ఆధ్వర్యంలో రూపొం దించిన పోస్టరు,కరపత్రా లను ఆవిష్కరించి మాట్లా డుతూ ఆత్మహత్య నివా రణ కమిటీ మరియు ఆరో గ్య మిత్ర స్వచ్ఛంద సంస్థలు సంయుక్తంగా గత 20 సంవ త్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో ఆత్మహత్యల నివారణపై నిరంతరం కృషి చేస్తూ ఇప్పటివరకు 28 మంది జీవితాలను కాపాడ డం అభినందనీయమని, ఇటీవల పోలీస్ శాఖలో జరుగుతున్న ఆత్మహత్యల పరంపరను దృష్టిలో పెట్టు కొని తెలంగాణ రాష్ట్ర పోలీసు బాస్ డిజిపి ఆదేశా ల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలో పోలీసు వారికి ప్రత్యేకంగా అవగాహన సదస్సులు నిర్వహించడం మంచి కార్యక్రమని,సంస్థ




సేవలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రా నికి కూడా విస్తరించాలని కోరారు.ఆత్మహత్యల నివా రణ కమిటీ చైర్మన్ ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ ఆత్మ హత్య ప్రయత్నం చేసుకునే వ్యక్తుల పట్ల,సమాజం స్వాంతన చేకూర్చి మానసి క ధైర్యాన్ని నింపాలని,తనకి ఎవరూ లేరనే,అగాధాన్ని పూడ్చే ప్రయత్నంతో భరోసా నింపాలని,కష్టాల్లో ఉన్న వ్యక్తికి తనకు ఉన్న అన్ని దారులు మూసుకుపోయి నప్పుడే ఆత్మహత్య ప్రయ త్నం అనే దారి తెరుచుకుం టుందని,ఆ ప్రమాదకర క్షణంలో మేమున్నామంటూ భరోసానిస్తే బయటపడతా రనీ తెలిపారు.ఈ కార్యక్ర మంలో శిలపర శెట్టి రాము,నీలవేణి,ఆరోగ్య మిత్ర సంస్థ ప్రతినిధి వినీల తదితరులు పాల్గొన్నారు.

## భారత సైనికుడు కమలేష్ కుమార్ యాదవ్‌కు కమ్యూనిటీ సపోర్ట్ అవార్డు



హైదరాబాద్, ఆగస్టు 1 (తెలంగాణ వాణి)

బీహ్యూమన్స్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భారత సైనికుడు కమలేష్ కుమార్ యాదవ్ (రఘుకులా)కు సమాజసేవ, మానవతా సేవలకు గుర్తింపుగా “కమ్యూనిటీ సపోర్ట్ అవార్డు” ప్రదానం చేశారు. దేశ సేవతో పాటు అవసరమైన వారికి నిస్వార్థంగా సహాయం చేస్తున్న ఆయన సేవలను ఫౌండేషన్ ప్రశంసించింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, సీఈఓ గజానన్ గంగాధరరావు బిడ్కర్‌తో పాటు డైరెక్టర్లు, ఇతర ప్రతినిధులు పాల్గొని కమలేష్ కుమార్ యాదవ్‌ను సత్కరించి అభినందించారు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వన మహోత్సవం



**హుస్నాబాద్, ఆగస్టు 1 (తెలంగాణ వాణి):**
హుస్నాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ వంకడోత్ లలిత ఆధ్వర్యంలో అధ్యాపకులు, విద్యార్థినులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డి. కరుణాకర్ వాలంటీర్లు నాటిన మొక్కలను బాధ్యతగా సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం డి రవీందర్, ఎస్. సదానందం, టి.నిర్మలాదేవి, బి లక్ష్మయ్య, ఏ.సంపత్ కే.సరూప,ఎస్.కవిత, జి.కవిత, ఆస్మాఫిర్దోస్, కుమారి ఓ.రాణి, అధ్యాపకేతర బృందము జూనియర్ అసిస్టెంట్లు కె.గీతాంజలి,ఎస్. రాములు, రికార్డ్ అసిస్టెంట్ టి. రమాదేవి, విద్యార్థినిలు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు

## సి.వి. రామన్ పాఠశాలలో ఆషాడ మాస గోరింటాకు వేడుకలు




**హుస్నాబాద్ ఆగస్టు 01 (తెలంగాణ వాణి ఆర్ సి)**
సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని సర్ సి.వి రామన్ ఉన్నత పాఠశాలలో ఆషాడ మాసం సందర్భంగా గోరింటాకు ఉత్సవ ఘనంగా నిర్వహించారు. మనసనాతన సాంప్రదాయం లో ఆషాడ మాసానికి ప్రత్యేక స్థానం ఉంది. అందులో భాగంగా పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు గోరింటాకు సేకరించి రోట్లో రుబ్బుకొని చేతులకు అలంకరించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాలప్రధానోపాధ్యాయులుకాయితనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఈ ఆషాడ మాసంలో విరివిగా దొరికే గోరింటాకు చేతులకు పెట్టుకోవడం ఆచారం మరియు సాంప్రదాయం. వర్షాకాలంలో వచ్చే అనారోగ్య సమస్యలను తగ్గించి శరీరానికి చలువ చేయడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని ఈ సాంప్రదాయం భావితరాలకు అందించే దృక్పథంతో పాఠశాలలో ఈఉత్సవాన్నినిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. అలాగేప్రతి సంవత్సరం ఈ ఆషాడ మాసంలో గోరింటాకు ఉత్సవాన్ని జరుపుకోవడం ఆనందదాయకమని,మహిళలకు సంతృప్తిని ఇచ్చే పండుగని అన్నారు. విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## దొరికిన సెల్‌ఫోన్‌ను యజమానికి అందించిన సమ్మన్న ముదిరాజ్



**వీణవంక, ఆగస్టు 1 (తెలంగాణ వాణి):**
కరీంనగర్ జిల్లా వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన గోనెల సమ్మన్న ముదిరాజ్ దొరికిన సెల్‌ఫోన్‌ను యజమానికి అప్పగించి నిజాయితీని చాటుకున్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం గూడెం బస్టాండ్ సమీపంలో దొరికిన ఫోన్ యజమానిని సామాజిక మాధ్యమాల ద్వారా గుర్తించారు. అనంతరం శనివారం మల్లారెడ్డిపల్లిలో గ్రామస్తుల సమక్షంలో సెల్‌ఫోన్‌ను యజమాని విల్సన్‌కు అందజేశారు. దీంతో బాధితుడు సమ్మన్నకు కృతజ్ఞతలు తెలపగా, గ్రామస్తులు ఆయన నిజాయితీని అభినందించారు. ఈ కార్యక్రమంలో గోనెల సమ్మన్న ముదిరాజ్, గుమ్మడి సంపత్, రాయణవేణి చంద్రయ్య, బాధితుడు విల్సన్, ముద్దసాని శంకరయ్యతో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు

## పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలి: ఉపాధి హామీ ఉద్యోగులు



**రాయికల్, ఆగస్టు 1 (తెలంగాణ వాణి):**
పెండింగ్‌లో ఉన్న పే స్కేల్, వేతనాలను వెంటనే విడుదల చేసి, ఉపాధి హామీ పథకం సిబ్బందిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ వీబీజీ రామ్‌జీ జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యోగులు చేపట్టిన పెన్‌డౌన్, షట్‌డౌన్ నిరసన రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఎంపీడీఓ చిరంజీవికి వినతిపత్రం సమర్పించారు. ఎన్నికల హామీ మేరకు పే స్కేల్ అమలు చేయాలని, ప్రతి నెలా సకాలంలో జీతాలు, పదోన్నతులు, బదిలీల అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో ఏపీఓ దివ్య, టీఏలు విజయ్, రాజేందర్ కంప్యూటర్ ఆపరేటర్లు వేణు, అమర్, కార్యాలయ సహాయకులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మూడు నెలల రేషన్ బియ్యాన్ని సద్వినియోగం చేసుకోండి: సివిల్ సప్లై అధికారి

**మెదక్, ఆగస్టు 1 (తెలంగాణ వాణి):**
మెదక్ జిల్లా రేషన్ కార్డుదారులకు ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్--2026 నెలల రేషన్ బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేస్తున్నట్లు జిల్లా సివిల్ సప్లై అధికారి తెలిపారు. లబ్ధిదారులు సమీప ఫెయిర్ ప్రైస్ షాపులో మూడు నెలల కోటాను పొందాలని, కుటుంబ సభ్యులందరికీ ఆగస్టు 31లోపు వ-ఖ్జ పూర్తి చేయించాలని సూచించారు. అలాగే ఖ్రీూ డీలర్లు నిర్ణీత సమయానికి దుకాణాలు తెరిచి బియ్యం పంపిణీతో పాటు 100 శాతం వ-ఖ్జ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



## ప్రధానోపాధ్యాయులు రవీంద్ర రెడ్డి సేవలు అభినందనీయం

**రాజాపేట, ఆగస్టు 1 (తెలంగాణ వాణి):**
సింగారం ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు లెక్కల రవీంద్ర రెడ్డి ఉద్యోగ విరమణ సందర్భంగా నిర్వహించిన సన్మాన సభలో మాజీ ప్రభుత్వ విప్ పాదూరి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు. రవీంద్ర రెడ్డి విద్యార్థుల విద్యాభివృద్ధి, పాఠశాల అభివృద్ధికి విశేష కృషి చేశారని కొనియాడారు. మండల విద్యాధికారి చందా రమేష్ మాట్లాడుతూ ఆయన కృషితో పాఠశాలలో విద్యార్థుల నమోదు గణనీయంగా పెరిగిందన్నారు. గ్రామ సర్పంచ్ ప్రమీలా పండరి కూడా పాఠశాల అభివృద్ధికి ఆయన చేసిన సేవలను ప్రశంసి ంచారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రధానోపాధ్యాయులు కె. మనోజ్ కుమార్ , టి. రాజు. బీ. వసంత , ఎస్. విజయలక్ష్మి , కిరణ్మయి, జే. ప్రభాకర్, జి. కోటిరెడ్డి, బి. రమేష్ , ఎం. శ్రీనివాస్ పీఆర్టీయూ కె. అమరేందర్ రెడ్డి , ఎస్. సుబ్బరాజు , జి. బాలరాజు టీపీయూఎస్ డి. జానయ్య టీపీటీఎఫ్ వీరభద్రం డీటీఎఫ్ నాగరాజు మండలంలోని ఉపాధ్యాయులు రవీంద్రారెడ్డి



బందు మిత్రులు పాల్గొన్నారు. అనంతరం అందరూ శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహ్వానితులను ఎంతో ఆకట్టుకున్నాయి. అంతకు ముందు పాఠశాలలో సుమారు 30 వేల రూపాయలు విలువ చేసే బ్యాగులను విద్యార్థులందరికీ ఉచితంగా పంపిణీ చేశారు.

## విద్యార్థుల అభివృద్ధికి నాణ్యమైన విద్య అవసరం : జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్



**జగిత్యాల, ఆగస్టు 1 (తెలంగాణ వాణి):**
రాయికల్ మండలం ఉప్పుమడుగ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలని, ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని సూచించారు. తరగతి గదులు, మౌలిక సదుపాయాలు, పారిశు ద్ధ్యం, మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న పాఠశాల భవనాన్ని ఆగస్టు 31లోగా పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. ఈ పరిశీలనలో డి.ఈ.వో. కె. రాము, తహసీల్దార్ నాగార్జున, ఎంపిడివో చిరంజీవి, ప్రిన్సిపాల్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు



## వర్షానికి ఇల్లు కూలి త్రుటిలో తప్పిన ప్రమాదం

**కంగ్టి, ఆగస్టు 1 (తెలంగాణ వాణి)**
సంగారెడ్డి జిల్లా కంగ్టి మండలం ముర్కుంజల్ గ్రామంలో భారీ వర్షాల కారణంగా గైనీ శరణప్ప ఇంటి పైకప్పు, గోడలు కూలిపోయాయి. ఘటనలో కుటుంబ సభ్యులు సురక్షితంగా బయటపడగా, ఇంట్లోని సామగ్రితో పాటు సుమారు రూ. 50 వేల నగదు మట్టిలో పూడిపోయింది. సమాచారం అందుకున్న సర్పంచ్ సారంగి అనూష లాల్ కుమార్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ప్రభుత్వం తక్షణ సహాయం అందించాలని కోరారు. వర్షాల వల్ల దెబ్బతిన్న ఇళ్లకు కూడా ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో ప్రాధాన్యం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బాలయ్య, కిష్టయ్య, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## వైద్య సదుపాయాల విస్తరణకు కృషి

**సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

**జగిత్యాల, ఆగస్టు 1 (తెలంగాణ వాణి):**
జగిత్యాల పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ శనివారం సీఎం సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా 80 మంది లబ్ధిదారులకు రూ. 80.60 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, జగిత్యాలలో వైద్య సదుపాయాల విస్తరణకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు గాజంగి నందయ్య, ఏఎంసీ చైర్మన్ గడ్డం నారాయణ రెడ్డి, టీపీసీసీ కార్యదర్శి బండ శంకర్, కో-ఆప్షన్ సభ్యులు గట్టు సతీశ్, ముజీబ్, మాజీ మున్సిపల్ చైర్మన్లు గిరి నాగభూషణం, గోలి శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్త



మోహన్, నాయకులు సమిండ్ల శ్రీనివాస్, అడువల లక్ష్మణ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు దుమల రాజ్‌కుమార్, కౌన్సిలర్లు అరవ లక్ష్మీరాజు, దయాల చంద్రకళ శంకర్, జిల్లా, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు భీరం రాజేశ్, శరత్, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల భూములకు, ఇండ్లకు నష్టపరిహారం చెల్లించాలి

**భారతీయ కిసాన్ సాంగ్ డివిజన్ ఇంచార్జ్ వేణుగోపాల్ రెడ్డి.**

**హుస్నాబాద్ ఆగస్టు 01 (తెలంగాణ వాణి ఆర్ సి)**
హుస్నాబాద్ నుండి కొత్తపల్లి వరకు స్టేట్ హైవే 100 ఫీట్ల రోడ్డు నిర్మాణంలో భాగంగా రైతులకు సంబంధించిన భూములు, ఇండ్లు కోల్పోవడం వలన తీవ్ర నష్టం ఏర్పడి రోడ్డున పడే పరిస్థితి ఉన్నందున మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించి వారికి ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందించి ఆదుకోవాలని భారతీయ కిసాన్ సాంగ్ డివిజన్ ఇన్చార్జ్ కవ్వ వేణుగోపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ గతంలోనే ఇష్టానుసారంగా డబుల్ రోడ్డు వేయడం వల్ల చాలామంది రైతులకు పొలాల నుండి భూమి కోల్పోవడం జరిగింది అప్పుడు కూడా నష్ట పరివారం ఇవ్వలేదు కానీ ఇప్పుడు 100 ఫీట్ల రోడ్డు తీయడం వల్ల ఒక్కొక్క రైతుకు దాదాపు 5 గుంటల నుండి 10గుంటల వరకుఅలాగే చిగురుమామిడి, సుందరగిరి గ్రామాల్లో ఇండ్లు కూడా పూర్తిగా కోల్పోయే పరిస్థితి ఏర్పడుతున్నది దీనిపై ఇప్పటివరకు కూడా ఆర్ఎంపీ అధికారులు కానీ హుస్నాబాద్ శాసన సభ్యులు మంత్రి పొన్నం ప్రభాకర్ భూమిని కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం




ఇస్తామని చెప్పడం లేదని,కాబట్టి ఇప్పటికైనా మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించి భూములు, ఇండ్లు కోల్పోతున్న రైతులు,ఇండ్ల యజమానులకు వెంటనే నష్టపరిహారంచెల్లించాలని, అలాగే కొంతమంది రైతుల యొక్క బావులు కూడా పోవడం జరుగుతుందని, కాబట్టి భావులకు కూడా ప్రత్యామ్నాయంగా బావులు తవ్వాలని లేకుంటే బావికి అయ్యే ఖర్చు మొత్తాన్ని కూడా ప్రభుత్వం చెల్లించే విధంగా కృషి చేయాలని భారతీయ కిసాన్ సాంగ్ డివిజన్ ఇంచార్జ్ వేణుగోపాల్ రెడ్డి డిమాండ్ చేశారు.

## ఆగస్టు 17 నుండి నిరవధిక సమ్మె

**దేవరకొండ ఆగస్టు 1 ( తెలంగాణ వాణి ప్రతినిధి)**
సిఆర్టి లతో సమానంగా వేతనాలు పెంచకుంటే ఆగస్టు 17 నుండి నిరవధిక సమ్మె చేయనున్నట్లు ముదిగొండ ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో పనిచేస్తున్నటువంటి అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయులు తమ న్యాయపరమైన డిమాండ్ల సాధన కోసం సమ్మె నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా చేపట్టనున్న సమ్మెకు సంబంధించి ముదిగొండ ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యా యురాలు భాగ్యలక్ష్మికి సమ్మె నోటీసులు అందజేసిన ఉపాధ్యా యులు మరియు ఉపాధ్యాయునిరాలు బాలరాజు బాలు లక్ష్మణ్



చందర్ సోనీ ధనమ్మ చంద్రకళ టాబస్సుమ్ తదితరులు నోటీస్ అందజేశారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి: జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్



**రాయికల్, ఆగస్టు 1 (తెలంగాణ వాణి):**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఉప్పుమడుగ కస్తూర్బా గాంధీ పాఠశాలను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలని, ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని సూచించారు. తరగతి గదులు, మౌలిక సదుపాయాలు, పారిశుద్ధ్యం, హాజరు పట్టికలను పరిశీలించి విద్యార్థులతో ముచ్చటిం చారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను తనిఖీ చేసి, ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న పాఠశాల భవనాన్ని ఆగస్టు 31లోగా పూర్తి చేయాలని సూచించారు. ఈ పరిశీలనలో డిఈఓ కె. రాము, తహసీల్దార్ నాగార్జున, ఎంపిడివో చిరంజీవి, ప్రిన్సిపాల్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు



**మల్లాపూర్, ఆగస్టు 1 (తెలంగాణ వాణి)**
: మల్లాపూర్ మండలం వెంకటరావుపేట అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కనుముల వెంకటేష్ మాట్లాడుతూ పుట్టిన రెండు గంటల్లోపు శిశువుకు ముర్రుపాలు పట్టించడం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. అంగన్‌వాడీ టీచర్ సంధ్యారాణి తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని పేర్కొంటూ గర్భిణీలు, బాలింతలకు ముర్రుపాల ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేష్, ఉప సర్పంచ్ తోట గంగారెడ్డి, పంచాయతీ కార్యదర్శి సురేష్, శైలజ, కోమల, జమున, పద్మావతి, ఆశా కార్యకర్తలు రాణి పంచాయతీ పాలకవర్గం గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు.

## ఆగస్టు 10 'జైల్ భరో' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**కొమురవెల్లి, ఆగస్టు 1 (తెలంగాణ వాణి):**
కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఆగస్టు 10న నిర్వహించే "జైల్ భరో" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజాసంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు కొమురవెల్లి మండలం రాంసాగర్ గ్రామంలో శనివారం కరపత్రాలు పంపిణీ చేశారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శెట్టిపల్లి సత్తిరెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు తాడూరి రవీందర్ మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, ఉపాధి హామీ పథకానికి తగిన నిధులు కేటాయించాలని, రైతు వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఆగస్టు 10న జరిగే కార్యక్రమంలో కార్మికులు, రైతులు, యువత, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింతల శ్రీనివాస్, చింతల కనకయ్య పాకనాటి బాలు, తాడూరి భరత్ కుమార్, ఎండి నన్నే సాహెబ్, తాడూరి భాస్కర్, పాకనాటి గోపాల్, గుజ్జ రాజయ్య, వేషం మల్లేశం, గ్రామపంచాయతీ కార్మికులు పాకనాటి యాదగిరి, నీరటి యాదమ్మ, తాడూరి పద్మ, గుజ్జ యాదమ్మ తదితరులు పాల్గొన్నారు

## అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు ప్రారంభం



**రాయికల్, ఆగస్టు 1 (తెలంగాణ వాణి):**
ఆగస్టు 1 నుంచి 7 వరకు నిర్వహించే తల్లిపాల వారోత్సవాలను రాయికల్ మున్సిపల్ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో 9వ వార్డు కౌన్సిలర్ బత్తిని మహేశ్వరి ప్రారంభించారు. సీడీపీవో జయప్రద ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఏడు నెలల చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించి, ముర్రుపాల ప్రాముఖ్యత, తల్లిపాల వల్ల తల్లి--బిడ్డలకు కలిగే ప్రయోజనాలను వివరించారు. గర్భిణులు, బాలింతలు అంగన్‌వాడీల్లో అందించే పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అధికారులు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాయికల్ సెక్టార్ సూపర్వైజర్ పద్మావతి, సెక్టార్ అంగన్వాడి టీచర్లు, గర్భిణీత బాలింతలు, పిల్లలు పాల్గొనడం జరిగింది.

## పాఠశాలలో ఘనంగా దొడ రానా ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకలు



**కోరుట్ల రూరల్, ఆగస్టు 1 (తెలంగాణ వాణి):**
కోరుట్ల మండలం ధర్మారం గ్రామ ప్రభుత్వ పాఠశాలలో దొడ రానా ప్రతాప్ రెడ్డి జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దొడ రానా ప్రతాప్ రెడ్డి, దొడ లింగారెడ్డి కలిసి 200 మంది విద్యార్థులకు శ్రీమద్భగవద్గీత పుస్తకాలను పంపిణీ చేశారు. విద్యార్థులు మంచి విలువలు, క్రమశిక్షణ, సంస్కారాలతో ఎదగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రంజిత్ రెడ్డి, ఉప సర్పంచ్ గణేష్, వార్డు సభ్యులు బాలు, మహేష్, ఏఎంసి డైరెక్టర్ బాపురెడ్డి, లింగారెడ్డి, విజయ్, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## విధుల్లోనే కొనసాగుతున్నాం: ఫీల్డ్ అసిస్టెంట్లు



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 1 (తెలంగాణ వాణి):**
జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని ఫీల్డ్ అసిస్టెంట్లు తాము విధుల్లోనే కొనసాగుతున్నామని మండల ఏపీఓ రామకృష్ణరాజుకు యూనియన్ అధ్యక్షుడు కర్నా సుమన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఏపీఓలు, టీఏఈసీలు, సీఓల జేఏసీ చేపట్టిన నిరసనలకు తమకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. వనమహోత్సవం, జలసిరి, ఇందిరమ్మ ఇళ్లు, ఫార్మ్ పాండ్ల కార్యక్రమాలను యథావిధిగా కొనసాగిస్తామని తెలిపారు. అలాగే లాగిన్ సమస్యను పరిష్కరించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ సభ్యులు బన్న పోచయ్య, సుంకే ప్రభాకర్, నల్ల రాజన్న, ఆర్మూర్ రాజేందర్, తిమ్మిని అంజయ్య, వంశీ, నరేందర్, బాషా, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్లో తల్లిపాల వారోత్సవాలు.




**ఇబ్రహీంపట్నం ఆగస్టు1 (తెలంగాణ వాణి విలేకరి)**
01ఆగస్టు 7 వరకు తల్లిపాల వారోత్సవాలు భాగంగా ఈరోజు అమ్మక్కపేట అంగన్వాడి సెంటర్ లో తల్లిపాల ప్రాముఖ్యత గురించి తల్లులకు సూపర్వైజర్ శోభారాణి మేడం బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టాలి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు పట్టించాలి తల్లిపాల వల్ల కలిగే ఉపయోగాలు గురించి తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అమ్మక్కపేట గ్రామ సర్పంచ్ కాశిరెడ్డి భాస్కర్ రెడ్డి గ్రామ పంచాయితీ కార్యదర్శి సరిత,ఏఎన్ఎం రాజమణి, అనిలా,ఆశాలు వనిత రేణుక అంగన్వాడి టీచర్ నవనీత రామలక్ష్మి తల్లులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో మస్కట్ నుంచి స్వగ్రామానికి శంకర్



**హుస్నాబాద్ రూరల్, ఆగస్టు 1 (తెలంగాణ వాణి):**
సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పందిల్ల గ్రామానికి చెందిన ఉప్పుల శంకర్ మస్కట్‌లో చిక్కుకుపోయిన పరిస్థితి నుంచి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో క్షేమంగా స్వగ్రామానికి చేరుకున్నాడు. శంకర్ గత జూలై 6న హైదరాబాద్‌కు చెందిన ఓ ప్రైవేట్ ఏజెన్సీ ద్వారా ఉపాధి కోసం మస్కట్‌కువెళ్లాడు. నిర్మాణ సంస్థలో ఉద్యోగం కల్పిస్తామని చెప్పిన ఏజెంట్లు అక్కడికి వెళ్లిన తర్వాత ప్యాకింగ్ పనిలో చేర్చడంతో పాటు సరైన వసతి, ఆహారం కూడా కల్పించలేదని ఆయన తెలిపాడు. దీంతో కంపెనీని వీడి గాబ్రా ప్రాంతంలో ఉన్న తెలుగువారి ఆశ్రయం పొందాడు. ఈ విషయాన్ని గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు శివకు తెలియజేయగా, ఆయన ద్వారా హుస్నాబాద్ మండల కాంగ్రెస్ నాయకులు వెన్న రాజు, బంక చందు, వి. వెంకటరమణ, అక్కు శ్రీనివాస్‌లు మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన మంత్రి భారత రాయబార కార్యాలయ అధికారులతో మాట్లాడి అవసరమైన చర్యలు చేపట్టించారు. ఎంబసీ అధికారులు కంపెనీతో ఉన్న ఒప్పందాన్ని రద్దు చేయించి శంకర్‌ను స్వదేశానికి పంపించారు. దీంతో జూలై 31న శంకర్ క్షేమంగా పందిల్ల గ్రామానికి చేరుకున్నాడు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ నాయకులు, తన మిత్రుడు శివ సహకారంతోనే స్వగ్రామానికి చేరుకోగలిగానని శంకర్ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్న రాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు శంకర్‌ను కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

# ఉత్తర తెలంగాణ రైతులకు గరిష్ట సాగునీరే లక్ష్యం : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**పెద్దపల్లి, ఆగస్టు 1 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి):**
ఉత్తర తెలంగాణ రైతులకు గరిష్టంగా సాగునీరు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం అంతర్గాం మండలంలోని ఎల్లంపల్లి రిజర్వాయర్‌ను మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గోదావరి జలాల వినియోగంపై ప్రభుత్వం సమగ్ర అధ్యయనం చేస్తోందన్నారు. ఎల్లంపల్లి, శ్రీరాంసాగర్, కడెం వంటి ప్రాజెక్టులు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మితమై దశాబ్దాలుగా రైతులకు సాగునీరు అందిస్తున్నాయని పేర్కొన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టులో భాగమని, దీనిని కాళేశ్వరం నీరుగా ప్రచారం చేయడం సరికాదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని మూడు బ్యారేజీల్లో నీటిని నిల్వ చేయవద్దని జాతీయ ఆనకట్టల భద్రతా సంస్థ (ఎన్‌డీఎస్‌ఏ) సూచించిందని తెలిపారు. నిపుణుల కమిటీ సిఫార్సుల మేరకు బ్యారేజీల పునరుద్ధరణకు



ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. వరద పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఎల్లంపల్లి నుంచి మిడ్‌మానేరు వరకు నీటిని ఎత్తిపోస్తున్నామని వెల్లడించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ప్రాజెక్టుల ప్రస్తుత జలస్థితిని పరిశీలించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. ఎన్‌డీఎస్‌ఏ సూచనల నేపథ్యంలో కాళేశ్వరం బ్యారేజీల అంశంపై అనవసర రాజకీయాలు చేయడం సరికాదన్నారు. మంత్రి వివేక్ వెంకటస్వామి



మాట్లాడుతూ, కాళేశ్వరం ప్రాజెక్టులోని మూడు బ్యారేజీలు నాణ్యత లోపాల కారణంగానే దెబ్బతిన్నాయని ఆరోపించారు. నీటిపారుదల రంగంలో జరిగిన తప్పిదాల వల్ల భారీగా ప్రజాధనం వృథా అయిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు డాక్టర్ సంజయ్ కుమార్, గడ్డం వినోద్ కుమార్, వెడ్మ బొజ్జు , మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, రామగుండం మేయర్ మహంకాళి స్వామి, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు

# పౌల్ట్రీ ట్రేడర్లతో ఇంటిగ్రేషన్ కంపెనీల చెలగాటం..

- ఏకపక్ష ధరల నిర్ణయాలతో తీవ్రంగా నష్టపోతున్న వ్యాపారులు
- రైతులు, ట్రేడర్లతో సమావేశం నిర్వహించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

పౌల్ట్రీ రంగంలో ఇంటిగ్రేషన్ కంపెనీలు అనుసరిస్తున్న ధరల విధానాల వల్ల పౌల్ట్రీ ట్రేడర్లు తీవ్రంగా నష్టపోతున్నారని వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ట్రేడర్లు, పౌల్ట్రీ రైతులతో ఎలాంటి సంప్రదింపులు లేకుండానే కంపెనీలు ఏకపక్షంగా ధరలను నిర్ణయించడం వల్ల మార్కెట్‌లో తీవ్ర అస్థిరత నెలకొంటోందని ఆరోపిస్తున్నారు. వ్యాపారుల వివరాల ప్రకారం, గత ఏడాది అక్టోబర్ 2025లో జరిగిన (బిఐసిసి) బాయిలర్ ఇంటిగ్రేషన్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశంలో సుమారు 14 ఇంటిగ్రేషన్ కంపెనీలు పాల్గొని కోళ్ల ధరపై మైనస్ రూ.7 విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించాయి. అయితే కొద్ది రోజులకే ఆ నిర్ణయాన్ని మార్చి మరో ధర విధానాన్ని అమలు చేశాయి. అనంతరం బీఐసీసీ ఆధ్వర్యంలో మరో సమావేశం నిర్వహించి మైనస్ రూ.10గా నిర్ణయించినప్పటికీ, ఇటీవల మరోసారి ట్రేడర్లకు



ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తమ సొంత నిర్ణయంతో ధరలను మార్చినట్లు వ్యాపారులు ఆరోపిస్తున్నారు. ఈ తరచూ మారుతున్న ధరల విధానాల వల్ల ముఖ్యంగా తెలంగాణలోని ఉత్తర తెలంగాణ జిల్లాల్లోని పౌల్ట్రీ ట్రేడర్లు భారీ ఆర్థిక నష్టాలను ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు. ట్రేడర్లతో పాటు పౌల్ట్రీ రైతులు కూడా ఈ విధానాల ప్రభావంతో నష్టపోతున్నారని పేర్కొన్నారు. ఇంటిగ్రేషన్ కంపెనీల కోళ్లు మార్కెట్‌లోకి వచ్చినప్పుడు ధరలను తగ్గిస్తూ, రైతుల కోళ్లు మార్కెట్‌కు వచ్చే సమయంలో మాత్రం ధరలను పెంచడం వల్ల మార్కెట్‌లో సమానత్వం లేకుండా పోతోందని ట్రేడర్లు విమర్శిస్తున్నారు. ఇలాంటి విధానాల కారణంగా ట్రేడర్లకు తగిన లాభాలు రావడం లేదని, వ్యాపార నిర్వహణ కూడా కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి వరకు ధరల నిర్ణయంలో ట్రేడర్ల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకపోవడం సరికాదని, పౌల్ట్రీ రంగంలోని అన్ని వర్గాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పారదర్శకమైన ధరల విధానాన్ని అమలు చేయాలని వారు కోరుతున్నారు. అధికారులు వెంటనే జోక్యం చేసుకుని ఇంటిగ్రేషన్ కంపెనీలు, పౌల్ట్రీ రైతులు, ట్రేడర్లతో సంయుక్త సమావేశం ఏర్పాటు చేసి అందరికీ ఆమోదయోగ్యమైన ధరల విధానాన్ని రూపొందించాలని పౌల్ట్రీ వ్యాపారులు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. మార్కెట్‌లో స్థిరత్వం తీసుకురావడంతో పాటు రైతులు, ట్రేడర్లు, వినియోగదారుల ప్రయోజనాలను కాపాడేలా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమం

**నాగిరెడ్డిపేట మండలం ఆగస్టు 1:( తెలంగాణ వాణి ప్రతినిధి)**
నాగిరెడ్డి పేట మండలంలోని ధర్మారెడ్డి గ్రామంలో సర్పంచ్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో పచ్చదనం, పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు . ప్రభుత్వ పాఠశాల ఆవరణలో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు . ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ.... మొక్కలను నాటితే ప్రకృతి మనకు స్వచ్ఛమైన గాలిని ఇస్తుందని తెలిపారు . స్వచ్ఛమైన గాలిని స్వీకరించడానికి పచ్చదనంగా ఉన్న మొక్కలను పెంచడం మన కర్తవ్యం . ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని ఒక్క మొక్కను నాటి పర్యావరణాన్ని కాపాడే విధంగా కృషి చేయాలని తెలిపారు . ఇట్టి కార్యక్రమంలో భాగంగా గ్రామ కార్యదర్శి రమేష్ , ఫీల్డ్




అసిస్టెంట్ శ్రీనివాస్ , ఉపాధ్యాయులు జ్యోతి, ప్రతిభ , అంగన్వాడి సమన్వయకర్తలు , వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు .



## బావిలో పడి వృద్ధురాలు మృతి

**వీణవంక, ఆగస్టు 1 (తెలంగాణ వాణి):**
కరీంనగర్ జిల్లా వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మేకల లచ్చవ్వ (80) ఇంటి సమీపంలోని వ్యవసాయ బావిలో పడి మృతి చెందారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడు తున్న ఆమె శుక్రవారం రాత్రి ఇంటి నుంచి బయటకు వెళ్లగా, శనివారం ఉదయం బావిలో మృతదేహంగా కనిపించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఎల్‌నినోపై రైతులకు అవగాహన





**కోరుట్ల రూరల్, ఆగస్టు 1 (తెలంగాణ వాణి):**
కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామసభలో ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులపై అవగాహన కల్పించారు. ఎంపీడీవో వోదెల రామకృష్ణ మాట్లాడుతూ రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని, తెలంగాణ జలసిరి కార్యక్రమంలో భాగంగా ఫార్మ్ పాండ్లు, ఇంకుడు గుంతలు, రీచార్జ్ పిట్లు వంటి నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. సర్పంచ్ ద్యావనపెల్లి రామకృష్ణ ప్రతి ఇంటిలో తప్పనిసరిగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సౌమ్య ఏఈఓ, హార్టికల్చర్ అధికారి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.



## రాజపేటలో తల్లిపాల వారోత్సవాలు

**రాజపేట, ఆగస్టు 1 (తెలంగాణ వాణి):**
రాజపేట–1 అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకుని ర్యాలీ, అవగాహన సమావేశం నిర్వహించారు. ఉప సర్పంచ్ నెమిల కేదారి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు డాక్టర్ మోసరాజు తల్లిపాల ప్రాముఖ్యతను వివరించి, పుట్టిన గంటలోపే శిశువుకు తల్లిపాలు ఇవ్వాలని సూచించారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రమణకుమారి అంగన్‌వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని తల్లులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాజాపేట సెక్రెటరీ రాజ మహేందర్ రెడ్డి ,హెచ్ ఈ ఓ బీకు నాయక్ అనిత ఆశ వర్కర్ కృష్ణ లీల అంగన్వాడి టీచర్భాగ్యలక్ష్మి పార్వతి భారతి చంద్రకళ తల్లులు పాల్గొన్నారు.

## భోరజ్ చెక్‌పోస్ట్‌లో అక్రమ ఆర్మీ మద్యం పట్టివేత

**ఆదిలాబాద్, ఆగస్టు 1 (తెలంగాణ వాణి):**
భోరజ్ అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్ట్ వద్ద ఎక్సైజ్ అధికారులు నిర్వహించిన వాహన తనిఖీల్లో మహారాష్ట్ర నుంచి అక్రమంగా తరలిస్తున్న 97 ఫుల్ బాటిళ్ల నాన్–డ్యూటీ పెయిడ్ ఆర్మీ లిక్కర్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి, మద్యం, కారు, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని తదుపరి చర్యల కోసం ఆదిలాబాద్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. జిల్లా సరిహద్దుల్లో అక్రమ మద్యం రవాణాపై కఠిన చర్యలు కొనసాగుతాయని అధికారులు హెచ్చరించారు.



## స్కూల్ బస్సుకు తృటిలో తప్పిన ప్రమాదం




**మెదక్, ఆగస్టు 1 (తెలంగాణ వాణి):**
మెదక్ మండలంలోని మక్త భూపతి––పుష్పాల వాగు వద్ద డాన్ బాస్కో స్కూల్ బస్సు శనివారం ప్రమాదానికి గురికావడంతో 30 మంది విద్యార్థులు తృటిలో ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. డ్రైవర్ అప్రమత్తతతో విద్యార్థులను వెంటనే బస్సు నుంచి దించగా, జేసీబీ సాయంతో బస్సును బయటకు తీశారు. దెబ్బతిన్న వంతెన మార్గంలో బస్సు నడపడం యాజమాన్యం నిర్లక్ష్యమని తల్లిదండ్రులు, స్థానికులు ఆరోపిస్తూ, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను కోరారు.

## పని నిమిత్తం వెళ్లిన వ్యక్తి అదృశ్యం -- మిస్సింగ్ కేసు నమోదు

**జమ్మికుంట,ఆగస్టు 1,(తెలంగాణ వాణి ప్రతినిధి)**
మడిపల్లి గ్రామానికి చెందిన పల్లకొండ మౌనిక తన భర్త పల్లకొండ సదయ్య (39), తండ్రి మైసయ్య, 2026 జూలై 30వ తేదీ మధ్యాహ్నం సుమారు 3 గంటల సమయంలో ఇంటి నుంచి పని నిమిత్తం బయటకు వెళ్లి, సాయంత్రం వరకు తిరిగి ఇంటికి రాకపోవడంతో ఆందోళనకు గురయ్యారు. కుటుంబ సభ్యులు, బంధువులు, చుట్టుపక్కల ప్రాంతాల్లో గాలించినప్పటికీ ఆయన ఆచూకీ లభించలేదు. దీంతో పల్లకొండ మౌనిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ఆధారంగా పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.సదరు వ్యక్తి ఆచూకీ తెలిసిన వారు సమీప పోలీసు స్టేషన్‌కు లేదా కుటుంబ సభ్యులకు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

## ఉచిత పోలీస్ కానిస్టేబుల్, ఎస్ఐ కోచింగ్‌కు శ్రీకారం

**నిర్మల్ - భైంసా: ఆగస్టు01(తెలంగాణ వాణి ప్రతినిధి)**



ప్రజా ట్రస్ట్ చైర్మన్ భోస్లే మోహన్ రావు పాటిల్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉచిత పోలీస్ కానిస్టేబుల్ మరియు సబ్ ఇన్‌స్పెక్టర్ కోచింగ్ తరగతులు 03-08-2026 (సోమవారం) ఉదయం 11:00 గంటలకు భైంసా జిన్నింగ్ అండ్ ప్రెస్సింగ్ ఆవరణలో ఘనంగా ప్రారంభం కానున్నాయి. ముధోల్ నియోజకవర్గంతో పాటు పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువత ఈ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకుని పోలీస్ ఉద్యోగాల సాధనకు సిద్ధం కావాలని భోస్లే మోహన్ రావు పాటిల్ పిలుపునిచ్చారు. నిపుణులైన అధ్యాపకులచే నాణ్యమైన శిక్షణ అందించబడుతుం దని,ఆసక్తి గల అభ్యర్థులు నిర్ణీత సమయానికి హాజరై ఈ సువర్ణ అవకాశాన్ని వినియోగిం చుకోవాలని కోరారు.

## తెలంగాణ విబిజి రామ్ జి జేఏసీ నేతల డిమాండ్ల సాధనకు సమ్మె నోటీసులు



**టేక్మాల్ /ఆగస్టు 01 (తెలంగాణ వాణి )**
ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ, జేఏసీ పిలుపు మేరకు విబిజి రాంజీ (ఉపాధి ) సిబ్బంది టేక్మాల్ ఎంపిడిఓ సత్యనారాయణ కు సమ్మె నోటీసులు అందజేశారు, గత 20 యేండ్లుగా ఉపాధిహామిలో పని చేస్తున్న తమకు పే స్కెల్, ఇవ్వాలని 3 నెలల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని, ప్రమోషన్లు, బదిలీలు చేపట్టాలని కోరారు, గత 3 రోజులుగా సిబ్బంది సమ్మె చేస్తు శనివారం నల్ల బ్యాడ్జీలు ధరించి పెన్ డౌన్ - షట్ డౌన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ఏ పి ఓ పౌల్, ఇసి బాలరాజ్, టి ఏ లు లక్ష్మయ్య, అనసూజా, కంప్యూటర్ ఆపరేటర్స్ సంగయ్య, కిషన్ లు పాల్గొన్నారు,

## బీఆర్ఎస్‌లో చేరిన లింగంపేట్ యువకులు



**ఎల్లారెడ్డి, ఆగస్టు 1 (తెలంగాణ వాణి):**
లింగంపేట్ మండలం శెట్పల్లి గ్రామానికి చెందిన పలువురు యువకులు శనివారం కామారెడ్డిలో మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జాజాల సురేందర్ వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై విశ్వాసంతోనే పార్టీలో చేరినట్లు యువకులు తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దివిటి రమేష్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## బాలల హక్కుల పరిరక్షణపై అవగాహన అవసరం

**-జిల్లా ప్రధాన న్యాయమూర్తి వీరయ్య**




**మంచిర్యాల,ఆగస్టు 01 (తెలంగాణ వాణి):**
బాలల హక్కుల పరిరక్షణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ వీరయ్య అన్నారు. నస్పూర్‌లో బాలల హక్కులు, పోక్సో చట్టంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.పిల్లలకు చిన్ననాటి నుంచే వారి హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించాలని, సోషల్ మీడియా ప్రభావంతో చెడు మార్గాల వైపు వెళ్లకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు జాగ్రత్తలు తీసుకో వాలని సూచించారు. మత్తు పదార్థాలు, చెడు వ్యసనాలకు పిల్లలు దూరంగా ఉండేలా చూడాల న్నారు.జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ గుడ్ టచ్--బ్యాడ్ టచ్‌పై పిల్లలకు అవగాహన కల్పించాలని, బాల కార్మికులను గుర్తించి విద్య అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. డీసీపీ ఎ.భాస్కర్ మాట్లాడుతూ బాలల హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు, అధికారులు, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రులకు ఘన స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్



**నిర్మల్, ఆగస్టు 01(తెలంగాణ వాణి ప్రతినిధి)**
కడెం ప్రాజెక్టు సందర్శన కోసం జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామిలకు జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, జిల్లా ఎస్పీ జానకి షర్మిల కలెక్టరేట్ హెలిప్యాడ్ వద్ద పూల మొక్కలు అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, అదనపు ఎస్పీ సాయి కిరణ్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కోర్టు కేసుల్లో శిక్షల శాతం పెంచేందుకు సమన్వయంతో పనిచేయాలి

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్, ఆగస్టు : 01 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**
ఆదిలాబాద్ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ సమావేశ మందిరంలో జిల్లా కోర్టు డ్యూటీ అధికారులతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లా డుతూ, కోర్టు విచారణలో ఉన్న కేసుల్లో నేరస్తులకు శిక్షలు పడేలా దర్యాప్తు అధికారులు, కోర్టు డ్యూటీ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కేసులలో సాక్ష్యాధారాలను పటిష్టంగా సమర్పిస్తూ, ప్రతి కేసును నిశితంగా పర్యవేక్షించి నేరస్తులకు శిక్షలు




పడేలా కృషి చేయాలని ఆదేశించారు. నేరస్తులకు శిక్షలు విధించబడినప్పుడే ప్రజల్లో పోలీసు శాఖపై విశ్వాసం మరింత బలపడుతుందని, బాధితులకు న్యాయం త్వరితగతిన అందేలా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎస్పీ సూచించారు. కోర్టు వ్యవహారాల్లో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా, పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం కోర్టు విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రశంసిస్తూ వారికి ప్రశంసా పత్రాలు, నగదు రివార్డులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో డీసీఆర్‌బీ ఎస్ఐ ప్రవీణ్, కోర్టు లైజన్ అధికారులు గంగా సింగ్, పండరి, కోర్టు డ్యూటీ అధికారులు, డిసిఆర్బి సిబ్బంది పాల్గొన్నారు.

## కోర్ట్ తీర్పును అనుసరించి ఇందుగార్డెన్‌ను స్వాధీనం చేసుకోవాలి

**మందమర్రి ఆగస్టు 01 (తెలంగాణ వాణి)**
గిరిజన భూముల్లో గిరిజన చట్టాలకు వ్యతిరేకంగా అక్రమంగా నిర్మాణం చేపట్టిన ఇందుగార్డెన్ ను కోర్ట్ తీర్పు ను అనుసరించి సంబంధిత అధికారులు స్వాధీనం చేసుకోవాలని నాయకపోడ్ రాష్ట్ర అధ్యక్షులు గంజి రాజన్న కోరారు. శనివారం ప్రెస్ క్లబ్ సమావేశం లో ఆయన మాట్లాడుతూ గిరిజన చట్టాలకు వ్యతిరేకంగా అక్రమంగా నిర్మాణం చేపట్టిన ఇందు గార్డెన్ పై గత 2016 లో ఐ టి డి ఏ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు. దీనిపై ఎస్ టి సి కోర్ట్ వాదనలు పరిశీలించి సదరు ఇందుగార్డెన్ యజమాని చేపట్టిన నిర్మాణం అక్రమమని తీర్పు ఇచ్చినట్లు తెలిపారు. దీనిపై సదరు యజమాని హైకోర్టు ను ఆశ్రయించగా ఈ నెల 28 న ఇరువురి వాదనలు విని యజమాని పిటిషన్ ను తిరస్క రించి అక్రమంగా చేపట్టిన ఇందు గార్డెన్‌ను స్వాధీనం చేసుకోవాలని సంబంధిత అధికారులకు కోర్ట్ ఉత్తర్వులు



జారీ చేసినట్లు తెలిపారు. దీనిపై స్థానిక తహసీల్ దార్ కు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. గిరిజన చట్టాలకు వ్యతిరేకంగా అక్రమంగా నిర్మించిన ఇందుగార్డెన్ ను అధికారులు స్వాధీనం చేసుకోని ఆదివాసుల హక్కులను కాపాడాలని కోరారు. ఈ సమావేశం లో తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి గంట సత్యం,అరుణ్ కుమార్, పి. పృథ్వి రాజ్, ఎస్. రాజేష్, జి. రమణ. ఆడే జంగు, పెంద్రం హనుమంత్ రావు, అనంతరావు, ప్రభాకర్ పాల్గొన్నారు.



## బొమ్మా బొరుసు ఆడుతూ 9 మంది అరెస్ట్

**మెదక్, ఆగస్టు 1 (తెలంగాణ వాణి):**
మెదక్ మండలం ర్యాలమడుగు గ్రామంలోని ఓ కల్లు దుకాణం వెనుక బొమ్మా బొరుసు ఆడుతున్న స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేసి తొమ్మిది మందిని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.7,910 నగదు, ఆరు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. జూదం, పేకాట, బొమ్మా బొరుసు వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు హెచ్చరించారు.

## భవిష్యత్ అవసరాలకు నీటిని నిల్వ చేయాలి

**కడెం ప్రాజెక్టును పరిశీలించిన రాష్ట్ర మంత్రుల బృందం**
**నిర్మల్, ఆగస్టు 01(తెలంగాణ వాణి ప్రతినిధి)**
భవిష్యత్తు తాగునీరు, సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రాజెక్టుల్లో నీటిని ప్రణాళికాబద్ధంగా నిల్వ చేయాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో ప్రాజెక్టుల పరిస్థితిని సమీక్షించేందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిలతో కూడిన మంత్రుల బృందం శనివారం కడెం ప్రాజెక్టును సందర్శించింది. పాజెక్టు వద్ద ఏర్పాటు చేసిన ఎల్ఈడీ తెరపై అధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పూర్తి స్థాయి నీటిమట్టం (ఎఫ్ఆర్ఎల్), ప్రస్తుత ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో, గేట్ల ద్వారా దిగువకు విడుదల చేస్తున్న నీటి పరిమాణం, ప్రస్తుత పరిస్థితులను మంత్రులకు వివరిం చారు. భవిష్యత్తులో తాగునీరు, సాగునీటి అవసరాలపై కూడా సమగ్ర సమాచారం అందించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావం, భవిష్యత్తు నీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని నీటి నిర్వహణకు శాస్త్రీయ విధానాన్ని అనుసరించాలని సూచించారు. ప్రజలకు ఎట్టి పరిస్థితుల్లోనూ తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు. ప్రాజెక్టుల నీటిమట్టాలు, పరిస్థితులను ప్రభుత్వం నిరంతరం సమీక్షిస్తుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా కడెం ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితి, నీటిమట్టం, నీటి నిల్వ సామర్థ్యం, సిల్టేషన్ సమస్యలు, నీటి పారుదల నిర్వహణపై మంత్రులకు వివరించారు. భవిష్యత్తు



అవసరాలను దృష్టిలో ఉంచుకొని నీటి వినియోగాన్ని శాస్త్రీయంగా నిర్వహిస్తూ సాగునీటి అవసరాలను తీర్చే ందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రాజెక్టులో సిల్టేషన్ ప్రధాన సమస్యగా మారిందని, సుమారు 7.5 టీఎంసీల సామర్థ్యం కలిగిన ప్రాజెక్టులో దాదాపు 50 శాతం వరకు పూడిక పేరుకుపో యినట్లు వివరించారు. దీనివల్ల నిల్వ సామర్థ్యం తగ్గుతున్న నేపథ్యంలో సమస్య పరిష్కారానికి దీర్ఘకాలిక కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. నీటిమట్టం 674--675 మీటర్లకు చేరినప్పుడు పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ రోజుల్లో నీటి విడుదల చేపట్టే విధంగా ప్రణాళిక సిద్ధం చేసినట్లు చెప్పారు. పూడిక సమస్యను దశలవారీగా తగ్గించి ప్రాజెక్టు నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు అవసరమైన సాంకేతిక చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పర్యటనలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, ఏఎస్పీ సాయి కిరణ్, ప్రజాప్రతినిధులు, ఇరిగేషన్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మందమర్రి ఏరియాలో 106 శాతం బొగ్గు ఉత్పత్తి



**మందమర్రి, ఆగస్టు 1 (తెలంగాణ వాణి):**
మందమర్రి ఏరియాలో జూలై-2026లో 106 శాతం బొగ్గు ఉత్పత్తి, 105 శాతం ఓవర్‌బర్డెన్ తొలగింపు లక్ష్యాన్ని సాధి ంచినట్లు ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ తెలిపారు. కేకే-05, కేకే ఓసీ గనులు 100 శాతం ఉత్పత్తి సాధించాయని పేర్కొన్నారు. ఈ విజయానికి కృషి చేసిన ఉద్యోగులు, అధికారులు, సూపర్‌వైజర్లను అభినందించిన ఆయన, రక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ఉత్పత్తి పెంపుపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ ఈ అండ్ ఎం బాలాజీ భగవతీ జా, డి జి ఎం (పర్సనల్) అశోక్, డి జి ఎం ఐ ఇ డి కిరణ్ కుమార్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి

**-బీజేవైఎం ఆధ్వర్యంలో కళాశాలల్లో సంతకాల సేకరణ**
**మంచిర్యాల,ఆగస్టు 01 (తెలంగాణ వాణి):**
విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేవైఎం ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా కేంద్రంలోని పలు డిగ్రీ కళాశాలల్లో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్, జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్ గౌడ్ సూచనలతో జిల్లా అధ్యక్షుడు శివకృష్ణ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా శివకృష్ణ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పట్టించు కోవడం లేదని విమర్శించారు. విద్యార్థులను అవమా నించేలా ముఖ్యమంత్రి వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. స్కాలర్‌షిప్, ఫీజు బకాయిలు విడుదల చేసే వరకు యువ




మోర్చా ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జోనల్ అధ్యక్షులు రాజు, స్వామిరెడ్డి, చక్రి, యువమోర్చా నాయకులు అశోక్, సాయి, వెంకటేష్, రవీందర్, విష్ణు, సాయికృష్ణ, సీనియర్ నాయకులు దేవేందర్, ప్రవీణ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## రక్తంతో ఎమ్మెల్యే చిత్రపటం గీసిన అభిమాని



**ఎల్లారెడ్డి, ఆగస్టు 1 (తెలంగాణ వాణి):**
ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ జన్మదినం సందర్భంగా గండిమాదానిపేటకు చెందిన అభిమాని కుచులకంటి శంకర్ తన రక్తంతో ఎమ్మెల్యే చిత్రపటాన్ని రూపొందించి బహుమతిగా అందజేశాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ శంకర్‌కు కృతజ్ఞతలు తెలిపి శాలువాతో సత్కరించారు.

## టీఆర్ఎస్ ఎల్లారెడ్డి మండల అధ్యక్షుడిగా మర్రి బాలయ్య ముదిరాజ్



**ఎల్లారెడ్డి, ఆగస్టు 1 (తెలంగాణ వాణి):**
తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు ఎల్లారెడ్డి మండల అధ్యక్షుడిగా మర్రి బాలయ్య ముదిరాజ్‌ను నియమించినట్లు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎదురుగట్ల సంపత్ గౌడ్ తెలిపారు. పార్టీ పట్ల ఆయన నిబద్ధత, ప్రజా సమస్యలపై చురుకైన వైఖరిని గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినట్లు పేర్కొంటూ, మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

## మంత్రి వ్యాఖ్యలపై దుష్ప్రచారం తగదు

**రామకృష్ణాపూర్,ఆగస్టు 01 (తెలంగాణ వాణి):**
మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి వ్యాఖ్యలను బీఆర్ఎస్ నాయ కులు వక్రీకరించి సోషల్ మీడియా, వాట్సాప్‌లో దుష్ప్రచారం చేయడం దురదృష్టకరమని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వొడ్నాల శ్రీనివాస్ అన్నారు.రామకృష్ణాపూర్‌లో వర్షాలకు దెబ్బతిన్న ఎన్‌హెచ్--363 సర్వీస్ రోడ్డు, కల్వర్టును మంత్రి వివేక్ వెంకట స్వామి పరిశీలించి, సమస్య తీవ్రతను ఫొటోల ద్వారా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పనులు త్వరగా మంజూరు చేయించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలను వక్రీకరించి రాజకీయ లబ్ధి పొందాలని బీఆర్ఎస్ ప్రయత్నించడం సరికాదన్నారు.ప్రతి వర్షాకాలంలో కుర్మపల్లి చెరువు అవుట్‌ఫ్లో కాలువ కారణంగా సర్వీస్ రోడ్డుపై సమస్య తలెత్తుతోందని, దీనిపై మంత్రి ఇప్పటికే ఎన్‌హెచ్ఏఐ అధికారులకు లేఖ రాశారని తెలిపారు. సర్వీస్ రోడ్డు, బాక్స్ కల్వర్టు, లైటింగ్ పనులు త్వరగా చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వ దృష్టికి సమస్యను



తీసుకెళ్తామని మంత్రి హామీ ఇచ్చారని చెప్పారు.ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టకుండా దుష్ప్రచారం చేయడం మానుకోవాలని బీఆర్ఎస్ నాయకులకు హితవు పలికారు. మంత్రి నాయకత్వంలో నియోజకవర్గ అభివృద్ధి పనులు వేగంగా సాగుతు న్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక

GENERAL

ఆదివారం
02. 8. 2026
telanganavanidaily


## అక్రమ గడ్డి మందుల రవాణాపై పోలీసుల ఉక్కుపాదం

- నలుగురు అరెస్ట్.. రూ.1.44 లక్షల విలువైన గడ్డి మందులు, వాహనాలు స్వాధీనం



**బెల్లంపల్లి,ఆగస్టు 01 (తెలంగాణ వాణి):**
మహారాష్ట్ర నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా గడ్డి మందులను తరలించి, రైతులకు అక్రమంగా విక్రయిస్తున్న నలుగురు వ్యక్తులను భీమిని పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి సుమారు రూ.1.44 లక్షల విలువైన గడ్డి మందులు, టయోటా ఇన్నోవా కారు, రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.రాంపూర్ గ్రామ శివారులోని ఎక్స్‌రోడ్ వద్ద ఇన్నోవా కారులో, వెంకటాపూర్ పరిసరాల్లో ద్విచక్ర వాహనాలపై గడ్డి మందులు అక్రమంగా తరలిస్తున్నారన్న సమాచారంతో భీమిని ఎస్సై కోటేశ్వర్ సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా భారీగా గడ్డి మందులు పట్టుబడ్డాయి.విచారణలో నిందితులు మహారాష్ట్రలోని రాజురా నుంచి గడ్డి మందులను కొనుగోలు చేసి భీమిని మండలంలోని రైతులకు అనధికారికంగా విక్రయించేందుకు తీసుకొస్తున్నట్లు వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు. కేసులు నమోదు చేసి నలుగురిని అరెస్ట్ చేశారు.ఈ సందర్భంగా డీసీపీ ఎ. భాస్కర్ మాట్లాడుతూ.. రైతులు ప్రభుత్వం అనుమతించిన, లైసెన్స్ కలిగిన ఎరువులు, పురుగుమందుల దుకాణాల నుంచే మందులు కొనుగోలు చేసి తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని సూచించారు. అనుమతులు లేకుండా గడ్డి మందులు విక్రయించే వారి సమాచారం పోలీసులకు అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ బి. శ్రీనివాస్ రావు, తాండూర్ సీఐ దేవయ్య, భీమిని ఎస్సై కోటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నాభావు సాఠే ఆశయాలు నేటి సమాజానికి స్ఫూర్తి: భోస్లే మోహన్‌రావు పటేల్



**భైంసా, ఆగస్టు 1 (తెలంగాణ వాణి):**
అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన ప్రజాకవి అన్నాభావు సాఠే ఆశయాలు సమాజానికి చిరస్మరణీయమైన స్ఫూర్తిగా నిలుస్తున్నాయని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు భోస్లే మోహన్‌రావు పటేల్ అన్నారు. భైంసాలో నిర్వహించిన అన్నాభావు సాఠే జయంతి కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించి, సామాజిక న్యాయం, సమానత్వం కోసం సాఠే చేసిన సేవలను కొనియాడారు. యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రజా ట్రస్ట్ సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ‘పోలీసులు మీకోసం’ కార్యక్రమంలో ఎస్పీ అఖిల్ మహాజన్



**ఆదిలాబాద్, ఆగస్టు 1 (తెలంగాణ వాణి):**
జైనథ్ మండలం పిప్పర్వాడ గ్రామంలో నిర్వహించిన ‘పోలీసులు మీకోసం’ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన 17 సీసీటీవీ కెమెరాలను ప్రారంభించి, నేరాల నియంత్రణలో ప్రజల భాగస్వామ్యం కీలకమని పేర్కొన్నారు. గంజాయి, మాదకద్రవ్యాలు, ఉద్యోగ మోసాలు, రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. హెల్మెట్ వినియోగంపై సూచనలు చేస్తూ 15 మంది వాహనదారులకు హెల్మెట్లు పంపిణీ చేశారు. అనంతరం వాలీబాల్ టోర్నమెంట్ విజేతలకు ట్రోఫీలు, నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి, జైనథ్ సీఐ జి. శ్రావణ్ కుమార్, ఎస్ఐలు పి. గౌతమ్, పీర్ సింగ్, పిప్పర్వాడ సర్పంచ్ సంతోష్ రెడ్డి, పూసాయి గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, మహిళలు, యువతతో పాటు సుమారు 250 మంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన అధికారులకు టీఎన్‌జీవో ఘన సన్మానం



**మంచిర్యాల, ఆగస్టు 1 (తెలంగాణ వాణి):**
పదవీ విరమణ పొందిన అటవీ శాఖ సీనియర్ అసిస్టెంట్ శ్రీదేవి, జిల్లా పంచాయతీ అధికారి దొంతినేని వెంకటేశ్వరరావు దంపతులను టీఎన్‌జీవో మంచిర్యాల జిల్లా కమిటీ ఘనంగా సన్మానించింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ వారికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ సేవల్లో వారు అందించిన సేవలు ప్రశంసనీయమని టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి బొడ్డు శ్రావణ్‌కుమార్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపురావు, కోశాధికారి సతీష్‌కుమార్, ఉపాధ్యక్షులు, సంయుక్త కార్యదర్శులు, మంచిర్యాల, బెల్లంపల్లి యూనిట్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే లక్ష్యం: కలెక్టర్ రాజర్షిషా

**ఆదిలాబాద్, ఆగస్టు 1 (తెలంగాణ వాణి):**
విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. కేఆర్కే కాలనీలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఆరోగ్య పాఠశాల, సీసీటీవీ కెమెరాల ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. విద్యార్థులు ఏడాదిలో కనీసం 200 రోజులు పాఠశాలకు హాజరుకావాలని, ఆరోగ్య పాఠశాల కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.



త్వరలో మార్నింగ్ బ్రేక్‌ఫాస్ట్ పథకం ప్రారంభిస్తామని తెలిపారు. అనంతరం సీసీటీవీ కెమెరాలను ప్రారంభించి, పాఠశాల అభివృద్ధికి సహకరించిన దాతలు, ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి, కౌన్సిలర్లు రజిత, మాన్కర్ నాక్సేన్, ఆరోగ్య పాఠశాల పర్యవేక్షకులు అజయ్, కాంప్లెక్ హెచ్ఎం సాధన, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నవీన్ యాదవ్, ఏఏపిసి చైర్మన్ రజియా సుల్తానా, దాతలు, విద్యార్థులు, తల్లిదండ్రులు, కాలనీ వాసులు, ఇతర అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## గవర్నర్ తో ఎల్ నినో నిపుణుల కమిటీ చైర్మన్ చిన్నారెడ్డి భేటీ

### గవర్నర్ శుక్ల కు నిపుణుల కమిటీ రిపోర్ట్ అందజేసిన చైర్మన్ చిన్నారెడ్డి సభ్యులు

**వనపర్తి : ఆగష్టు 1, (వనపర్తి ప్రతినిధి)**
దేశ వ్యాప్తంగా పప్పు దినుసులు, వంటి నూనె సమస్య తీవ్రంగా ఉందని, ఈ సమస్య నుంచి అధిగమించేందుకు పప్పు దినుసులు, పామాయిల్ ఉత్పత్తులపై దృష్టిని సారించాలని,ఆ పంటల సాగుపై కృషి చేయాలని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల గ?రు రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. శనివారం లోక్ భవన్ లో రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా తో రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్, ఎల్ నినో ప్రభావంపై నిపుణుల కమిటీ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి, వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి సురేంద్ర మోహన్, డైరెక్టర్ గోపి, హార్టికల్చర్ డైరెక్టర్ యాస్మిన్ బాషా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఎల్ నినో ప్రభావంపై నిపుణుల కమిటీ రూపొందించిన రిపోర్ట్ ను వారు గవర్నర్ కు అందజేశారు.ఈ సందర్భంగా గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల వారితో వ్యవసాయం, దాని అనుబంధ అంశాలపై చర్చించారు. వ్యవసాయ కుటుంబ నేపథ్యం ఉండటం వల్ల పలు అంశాలపై గవర్నర్ తన అభిప్రాయాలను నిపుణుల కమిటీ బృందంతో పంచుకున్నారు .దేశ వ్యాప్తంగా పప్పు దినుసుల కొరత తీవ్రంగా ఉండడం వల్ల విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని గవర్నర్ అన్నారు. పప్పు దినుసుల దిగుమతి కోసం సుమారు రూ. 34, 054 కోట్లు కేంద్ర ప్రభుత్వం వెచ్చిస్తోందని తెలిపారు. వంట



నూనె కొరత కూడా దేశంలో పెద్ద ఎత్తున ఉందని, అందుకోసం ఆయిల్ ఫామ్ సాగుపై దృష్టి సారించాలని గవర్నర్ అన్నారు. అయితే రాష్ట్రంలో ఆయిల్ ఫామ్ సాగు సంతృప్తికరంగా ఉందన్నారు. దేశ అవసరాల కోసం ప్రతి సంవత్సరం సుమారు ఒక లక్ష 61 వేల కోట్ల రూపాయలు వెచ్చించి విదేశాల నుంచి వంట నూనెను దిగుమతి చేసుకునే పరిస్థితి ఏర్పడుతోందని గవర్నర్ శుక్ల పేర్కొన్నారు.పప్పు దినుసులు, ఆయిల్ ఫామ్ సాగు వల్ల రాష్టంతో పాటు దేశంలో వాటి కొరత నుంచి బయట పడవచ్చు అని గవర్నర్ శుక్ల అభిప్రాయపడ్డారు.రాష్ట్రంలో హార్టికల్చర్ అభివృద్ధిపై, కూరగాయల సాగుపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు బాగున్నాయని, ఇదే స్ఫూర్తి కొనసాగించాలని గవర్నర్ సూచించారు.ఎల్ నినో ప్రభావం నుంచి నిలదొక్కుకునేందుకు నిపుణుల కమిటీ చేసిన సిఫార్సులు బాగున్నాయని, నిపుణుల కమిటీ రిపోర్టు వివరంగా ఉందని కమిటీ చైర్మన్ చిన్నారెడ్డి ని, సభ్యులను గవర్నర్ శుక్ల అభినందించారు.

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాల పండుగ: డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

**వనపర్తి, ఆగస్టు 1 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
బోనాల పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీక అని, గంగాజమున తహజీబ్ సంస్కృతిని కొనసాగిస్తూ పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు.మహేశ్వరం నియోజకవర్గంలోని 43 ఆలయాల్లో బోనాల పండుగ నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.17.43 లక్షల ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కులను శనివారం జిల్లెలగూడ వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో స్థానిక ఎమ్మెల్యే పీ. సబితా ఇంద్రారెడ్డితో కలిసి ఆలయ కమిటీలకు అందజేశారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ, గ్రామదేవతల ఆశీస్సుల కోసం బోనాల పండుగను తరతరాలుగా ఘనంగా నిర్వహించడం తెలంగాణ సంప్రదాయమని తెలిపారు. బోనం అంటే భోజనమని, వివిధ రకాల వంటకాలతో గ్రామదేవతలకు నైవేద్యం సమర్పించడం తెలంగాణ ప్రత్యేకత అని



పేర్కొన్నారు. రాష్ట్రంలో అన్ని మతాలు, అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ఉంటూ గంగాజమున తహజీబ్ సంస్కృతిని పరిరక్షించాలని, రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి కలిసి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్, మాజీ మేయర్ పారిజాతా రెడ్డి, తెలుగు విశ్వవిద్యాలయం వైస్‌చాన్సలర్ నిత్యానందరావు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్య అధికారులను ఉపేక్షించం: ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి, ఆగస్టు 1 (తెలంగాణ వాణి):**
రేవల్లి, ఏదుల మండల సర్వసభ్య సమావేశాల్లో పాల్గొన్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చేసే అధికారులను ఉపేక్షించబోమని హెచ్చరించారు. రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని, ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఫార్మ్‌పాండ్లు, ఇంకుడు గుంతల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించి ఉన్నత విద్య అందించాలని, వైద్య సేవలు, విద్యుత్, తాగునీటి సమస్యల పరిష్కారానికి అధికారులు బాధ్యతగా పనిచేయాలని సూచించారు. ప్రతి 45 రోజులకు సర్వసభ్య



సమావేశాలు నిర్వహిస్తూ పనితీరులో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.



## మత్తుకు దూరంగా ఉండి ఆరోగ్యకర జీవనశైలిని అలవర్చుకోవాలి

**వనపర్తి, ఆగస్టు 1 (తెలంగాణ వాణి):**
ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో “నశా ముక్త్ భారత్” కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. ఈశ్వరయ్య మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నుక్కడ్ నాటకం, వ్యాసరచన, పోస్టర్, పాటల పోటీలు నిర్వహించి విజేతలకు ఎక్సైజ్ ఎస్ఐ పృథ్వీరాజ్ సునీత బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులతో నశా ముక్త్ భారత్ ప్రతిజ్ఞ చేయించారు..ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రామరాజు యాదవ్, అకాడమీ కోఆర్డినేటర్ కే దామోదర్ రెడ్డి, కళాశాల అధ్యాపకులు, డాక్టర్ జి సుష్మ, డాక్టర్ ఎల్ పుష్ప, కే గోవర్ధన్, డాక్టర్ శ్రీ మన్నేమన్న, డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ కే జగదీశ్వరయ్య, స్రవంతి, యువ రూప లక్ష్మి, విద్యార్థులు,పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## అమ్మవారికి గంగ బోనం సమర్పించిన ముదిరాజు కులస్తులు

**చౌటుప్పల్ ఆగస్టు 1 (తెలంగాణ వారి డివిజన్ ప్రతినిధి)**
చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామ పరిధిలోని జాతీయ రహదారి పైన ఉన్న శ్రీ ఆందోల్ మైసమ్మ 21వ బోనాల మహోత్సవం సందర్భంగా శనివారం అమ్మవారికి ముదిరాజ్ కులస్తులు గంగ బోనం సమర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు సోప్పరి మల్లేష్,ప్రదాన కార్యదర్శి దేప శ్యాంసుందర్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు గుండ్ల అనిల్, డైరెక్టర్లు పెరుమాండ్ల మహేష్, బండారు లింగస్వామి,దేప రాజీవ,గుండ్ల చంద్రశేఖర్,సంఘ సభ్యులు గుండ్ల మహేష్ బండారు మల్లేష్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.





## ద్విచక్ర వాహనం అదుపు తప్పి ఇద్దరు యువకులు మృతి

**చిలుకూరు ఆగస్టు 1( తెలంగాణ వాణి )**
చిలుకూరు మండల కేంద్రంలోని జానకి నగర్ స్టేజి వద్ద, బైక్ అదుపుతప్పి ఇద్దరు యువకులు మృతి

చెందిన ఘటన శనివారం కోదాడ– జడ్చర్ల జాతీయ రహదారిపై చిలుకూరు గ్రామ పరిధిలోని జానకి నగర్ స్టేజి వద్ద జరిగింది. హుజూర్నగర్ మండల పరిధిలోని బూరుగడ్డకు చెందిన గడ్డం లోకేష్(19), ఎన్టీఆర్ జిల్లా షేర్మహ్మద్ పేటకు చెందిన చల్లా అనిల్,(20)లు ఇద్దరు దగ్గర బంధువులు, మఠంపల్లి లోని పంక్షన్కు వెళ్ళి బైక్పై తిరిగివెళ్తుండగా చిలుకూరు గ్రామ పరిధిలోని జానకి నగర్ స్టేజి దగ్గరకు రాగానే ప్రమాధవశాత్తు బైక్ అదుపుతప్పి కిందపడ్డారు. దీంతో ఇద్దరికి తలకు తీవ్ర గాయాలై అక్కడిక్కడే మృతి చెందినారు. ఘటన స్థలంకు చేరుకున్న పోలీసులు మృతదేహాలను శవపరీక్ష నిమిత్తం కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతుడు లోకేష్ తండ్రి నాగయ్య ఇచ్చిన ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లుగా ఎస్ఐ, బండి మోహన్ తెలిపారు.

## ఉగ్ర నరసింహస్వామి సన్నిధిలో అన్నదాన కార్యక్రమం



**హుజూర్‌నగర్, జూలై 31 (తెలంగాణ వాణి)**
: హుజూర్‌నగర్ సమీపంలోని పడగరాయిగుట్ట స్వయంభూ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శుక్రవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ తెలిపింది. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు శాగం రెడ్డి కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి పొనుగుపాటి వెంకటేశ్వరరావుతో పాటు కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## హరితహారంతో స్మశానవాటికలో మొక్కల నాటకం



**హసన్‌పర్తి, ఆగస్టు 1 (తెలంగాణ వాణి):**
హసన్‌పర్తి మండల కేంద్రంలోని రజక స్మశానవాటికలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గోపరాజు యాదగిరి ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమం నిర్వహించి మొక్కలు నాటారు. స్మశానవాటికలో పచ్చదనం పెంపొందించి, అంత్యక్రియలకు వచ్చే వారికి నీడ కల్పించడమే లక్ష్యమని ఆయన తెలిపారు. నాటిన మొక్కల సంరక్షణ బాధ్యతను రజక సంఘ సభ్యులు స్వీకరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, రజక సంఘ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

# కామన్వెల్త్ గేమ్స్‌లో భారత్‌కు మరో స్వర్ణం



## జూడోలో అస్మితా దే చరిత్ర.. భారత్‌కు తొలి గోల్డ్

## 18 పతకాలతో పట్టికలో 8వ స్థానంలో భారత్

**గ్లాస్గో,** గ్లాస్గోలో జరుగుతున్న 23వ కామన్‌వెల్త్ గేమ్స్ (2026)లో భారత జూడో క్రీడాకారిణి అస్మితా దే కొత్త చరిత్ర సృష్టించారు. మహిళల 48 కేజీల విభాగంలో స్వర్ణ పతకం సాధించి, కామన్‌వెల్త్ గేమ్స్ జూడో పోటీలలో భారత్‌కు మొట్టమొదటి గోల్డ్ మెడల్ అందించిన క్రీడాకారిణిగా నిలిచారు. ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్ పోరులో అస్మితా కెనడాకు చెందిన హెయిడీ క్యాచ్‌ను ఓడించారు. మ్యాచ్ ప్రారంభం నుంచి ఇద్దరు క్రీడాకారులు ఎంతో జాగ్రత్తగా ఆడారు. ఒక దశలో కెనడా క్రీడాకారిణి 'యూకో' పాయింట్‌తో ఆధిక్యం సాధించినప్పటికీ, అస్మితా వెంటనే పుంజుకుని ప్రతిగా 'యూకో' పాయింట్ సాధించి 1-1తో సమానం చేశారు. నిర్ణీత సమయంలో ఇరు ప్రతినిధులు సమవుజ్జీలుగా నిలవడంతో మ్యాచ్ 'గోల్డెన్ స్కోర్' (సడన్ డెత్) కు దారితీసింది. ఒత్తిడిని జయించిన అస్మితా, సరైన సమయానికి అత్యంత ప్రతిభావంతమైన 'యూకో' పాయింట్‌ను సాధించి భారత్ కలల స్వర్ణాన్ని ఖాయం చేశారు. ఈ గెలుపుతో కామన్‌వెల్త్ గేమ్స్ జూడో చరిత్రలో స్వర్ణం సాధించిన మొదటి భారతీయ క్రీడాకారిణిగా అస్మిత నిలిచారు. ఆమె చూపిన ప్రతిభ, ఆత్మవిశ్వాసం దేశానికి గర్వకారణంగా మారాయి.

ఇప్పటి వరకు భారత్ సాధించిన పతకాల విషయానికి వస్తే.. స్వర్ణ పతకాల్లో.. అస్మితా దే (జూడో), మీరాబాయి చాను (వెయిట్‌లిఫ్టింగ్), షర్మిల ధాన్‌కర్ (పారా అథ్లెటిక్స్), దిలీప్ మహదు గావిత్ (పారా అథ్లెటిక్స్). రజత పతకాల విషయానికి వస్తే.. రిషికాంత సింగ్, ముత్తుపాండి రాజా, జ్ఞానేశ్వరి యాదవ్, హర్‌జిందర్ కౌర్, లవ్‌ప్రీత్ సింగ్ (వెయిట్‌లిఫ్టింగ్), సర్వేష్ కుషారే, గుల్వీర్ సింగ్, ఎం. శ్రీశంకర్ (అథ్లెటిక్స్). కాంస్య పతకాల విషయానికి వస్తే.. సీమా కలిరామ్నా, బింద్యారాణి దేవి, శిల్ప కె. షైలా, ఝుండూ కుమార్ సాధించారు. ప్రస్తుతం ఇండియా 4 స్వర్ణాలు, 10 రజతాలు, 4 కాంస్యాలతో మొత్తం 18 పతకాలు సాధించి 8వ స్థానంలో నిలిచింది.

# 64 బంతుల్లో విధ్వంసం




## అజేయ శతకంతో శ్రీలంకకు చిరస్మరణీయ విజయం

## పాకిస్థాన్‌పై ఇమేషా దులాని వీరోచిత ఇన్నింగ్స్.. సిరీస్‌లో 1-0 ఆధిక్యం

**కొలంబో,** పాకిస్థాన్‌తో జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో శ్రీలంక మహిళా క్రికెటర్ ఇమేషా దులాని అద్భుతమైన శతకంతో సంచలనం సృష్టించింది. ఈ ఇన్నింగ్స్‌తో ఆమె శ్రీలంక జట్టును విజయతీరాలకు చేర్చడమే కాకుండా ఒక అరుదైన రికార్డును తన పేరిట లిఖించుకుంది. మహిళల టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో శ్రీలంక తరఫున సెంచరీ చేసిన రెండో మహిళా బ్యాటర్‌గా దులాని నిలిచింది. అంతకుముందు 2019లో ఆస్ట్రేలియాపై చామరి అటపట్టు శ్రీలంక తరఫున తొలి సెంచరీ సాధించగా, దాదాపు ఏడేళ్ల విరామం తర్వాత దులాని (64 బంతుల్లో 101 నాటౌట్) ఈ ఘనత సాధించింది. ఈ విజయంతో మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో శ్రీలంక 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. టాస్ గెలిచిన శ్రీలంక మొదట ఫీల్డింగ్ ఎంచుకోగా, బ్యాటింగ్‌కు దిగిన పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 176 పరుగుల భారీ స్కోరు చేసింది. పాకిస్థాన్ ఇన్నింగ్స్‌లో షవాల్ జుల్ఫికర్ 61 పరుగులతో అత్యధిక స్కోరర్‌గా నిలవగా, కెప్టెన్ మునీబా అలీ 42 పరుగులు సాధించింది. శ్రీలంక బౌలర్లలో కవిషా దిల్హారి రెండు వికెట్లు తీయగా, కావ్య కవింది, సుగంధిక కుమారి, చాముడి ప్రబోధ తలా ఒక వికెట్ పడగొట్టారు. అనంతరం 177 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంకకు ఓపెనర్లు ఇమేషా దులాని, కెప్టెన్ చామరి అటపట్టు మొదటి వికెట్‌కు 78 పరుగుల భాగస్వామ్యంతో మంచి ప్రారంభాన్ని ఇచ్చారు. నాశ్రా సంధూ బౌలింగ్‌లో అటపట్టు (39) అవుట్ అయిన తర్వాత, విశిమి గుణరత్నె (3), హర్షిత సమరవిక్రమ (7), కవిషా దిల్హారి (11) త్వరత్వరగానే నిష్క్రమించారు. అయితే ఒకవైపు వికెట్లు పడుతున్నా దులాని మాత్రం క్రీజులో నిలకడగా ఆడుతూ పాకిస్థాన్ బౌలర్లను ఎదుర్కొంది. ఆమె తన ఇన్నింగ్స్‌లో 17 ఫోర్లు, ఒక సిక్సర్‌తో అజేయంగా 101 పరుగులు చేసి జట్టును విజయతీరాలకు చేర్చింది. 19వ ఓవర్ చివరి బంతికి శ్రీలంక విజయాన్ని ఖాయం చేసుకుంది. పాకిస్థాన్ బౌలర్లలో నాశ్రా సంధూ రెండు వికెట్లు పడగొట్టింది.

# రుతురాజ్, పటీదార్‌కు మళ్లీ నిరాశ

## భారత్ టెస్టు జట్టులో చోటు దక్కని ఐదుగురు ప్రముఖులు

## శ్రీలంక సిరీస్‌కు 15 మంది జట్టును ప్రకటించిన బీసీసీఐ




న్యూఢిల్లీ, శ్రీలంకతో జరగనున్న రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌కు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) 15 మంది సభ్యులతో కూడిన జట్టును ప్రకటించింది. యువ ఆటగాడు సారాంశ్ జైన్‌కు తొలిసారి అవకాశం కల్పించగా, పలువురు ప్రముఖులకు చోటు దక్కకపోవడం చర్చనీయాంశమైంది. ఆగస్టు 15 నుంచి 19 వరకు గాల్‌లో తొలి టెస్టు, ఆగస్టు 23 నుంచి 27 వరకు కొలంబోలో రెండో టెస్టు జరగనుంది. సిరీస్‌కు ముందు ఆగస్టు 7 నుంచి భారత జట్టు నాలుగు రోజుల ప్రాక్టీస్ మ్యాచ్ ఆడనుంది. ఈ జట్టు ఎంపికలో సీనియర్ పేసర్ మహ్మద్ షమీకి మరోసారి అవకాశం దక్కలేదు. ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత జట్టుకు దూరంగా ఉన్న షమీ దేశవాళీ క్రికెట్‌లో రాణిస్తున్నప్పటికీ సెలెక్టర్లు ఆయనను పరిగణనలోకి తీసుకోలేదు. దేశవాళీ క్రికెట్‌లో నిలకడైన ప్రదర్శనలు చేస్తున్న రుతురాజ్ గైక్వాడ్, రజత్ పటీదార్‌లకు కూడా నిరాశే ఎదురైంది. అలాగే రంజీ ట్రోఫీలో అత్యధిక వికెట్లు సాధించిన జమ్మూ కాశ్మీర్ పేసర్ ఆకిబ్ నబీ డార్‌కు కూడా జట్టులో స్థానం లభించలేదు. గతంలో ఫిట్‌నెస్ మెరుగుపర్చుకుని తిరిగి రాణించిన సర్ఫరాజ్ ఖాన్‌ను కూడా సెలెక్టర్లు పక్కన పెట్టారు. శుభ్‌మన్ గిల్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించనుండగా, కేఎల్ రాహుల్ వైస్ కెప్టెన్‌గా బాధ్యతలు నిర్వర్తించనున్నారు. జట్టులో యశస్వి జైస్వాల్, రిషభ్ పంత్, ధ్రువ్ జురెల్, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, మానవ్ సుతార్, మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, గుర్నూర్ బ్రార్, దేవదత్ పడిక్కల్ తదితరులు చోటు దక్కించుకున్నారు. వాషింగ్టన్ సుందర్ తొలి టెస్టుకు అందుబాటులో ఉండరని బీసీసీఐ వెల్లడించింది. సాయి సుదర్శన్, జస్ప్రీత్ బుమ్రా తుది జట్టులో ఆడే విషయంపై బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నుంచి ఫిట్‌నెస్ క్లియరెన్స్ వచ్చిన తర్వాతే నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపింది. అయితే బుమ్రా ఫిట్‌నెస్ సాధించినట్లు వార్తలు వస్తుండటంతో తొలి టెస్టులో ఆయన బరిలోకి దిగే అవకాశాలు ఉన్నట్లు క్రికెట్ వర్గాలు భావిస్తున్నాయి.




# ప్రైవేట్ సంస్థలకు వరల్డ్‌కప్ హక్కుల విక్రయం?

## ఫిఫా ప్రతిపాదనపై ప్రపంచవ్యాప్తంగా తీవ్ర వ్యతిరేకత

## 20 బిలియన్ డాలర్ల ప్రణాళికతో వివాదంలో అధ్యక్షుడు ఇన్ఫాంటినో

**జ్యూరిక్,** :ప్రపంచ ఫుట్‌బాల్ పాలక సంస్థ ఫిఫా ప్రతిపాదించిన వరల్డ్‌కప్ వాణిజ్య హక్కుల విక్రయ ప్రణాళికపై ప్రపంచవ్యాప్తంగా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఫిఫా అధ్యక్షుడు జియాని ఇన్ఫాంటినో, ప్రపంచకప్‌తో పాటు క్లబ్ వరల్డ్‌కప్ వాణిజ్య హక్కులను సుమారు 20 బిలియన్ డాలర్ల విలువైన ప్రత్యేక అనుబంధ సంస్థగా మార్చి, అందులో 20 శాతం వాటాను ప్రైవేట్ ఈక్విటీ సంస్థలకు విక్రయించే ప్రతిపాదన తీసుకురావడం వివాదానికి దారితీసింది. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఫిఫా సీనియర్ సలహాదారు కార్లోస్ కార్డెయిరో తన పదవికి రాజీనామా చేశారు. ఈ ప్రతిపాదన ఫుట్‌బాల్ భవిష్యత్తుకు ప్రమాదకరమని ఆయన పేర్కొంటూ, ఈ వ్యవహారంతో తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఫిఫా ప్రతిపాదనను ఇప్పటికే యూరప్, ఉత్తర అమెరికా ఫుట్‌బాల్ సమాఖ్యలు తిరస్కరించగా, తాజాగా ఆసియా ఫుట్‌బాల్ కాన్ఫెడరేషన్ కూడా వాటికి మద్దతు ప్రకటించింది. ఈ ప్రణాళికను ఉపసంహరించుకునే వరకు ఫిఫా నిర్వహించే టోర్నమెంట్‌లను బహిష్కరించే అంశాన్ని కూడా యూరోపియన్ సమాఖ్య పరిశీలిస్తున్నట్లు సమాచారం. విమర్శలపై స్పందించిన ఫిఫా, తాము ఫుట్‌బాల్‌ను విక్రయించడం లేదని స్పష్టం చేసింది. ప్రతిపాదిత పెట్టుబడి ప్రణాళికపై అపోహలు నెలకొన్నాయని, సభ్య దేశాలకు పూర్తి వివరాలు తెలియజేస్తామని పేర్కొంది. అయితే ఆసియా ఫుట్‌బాల్ కాన్ఫెడరేషన్ మాత్రం సభ్య దేశాలతో తగిన సంప్రదింపులు జరపకుండా నిర్ణయాలు తీసుకోవడం సరైన విధానం కాదని, ఫిఫా పరిపాలనా వ్యవస్థపై సమగ్ర సమీక్ష చేపట్టాలని డిమాండ్ చేసింది. ఇదిలా ఉండగా, వచ్చే ఏడాది జరగనున్న ఫిఫా అధ్యక్ష ఎన్నికల్లో జియాని ఇన్ఫాంటినో మరోసారి పోటీ చేయాలని భావిస్తున్న నేపథ్యంలో ఈ వివాదం ఆయనకు రాజకీయంగా ప్రతికూలంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. అలాగే రానున్న మహిళల అండర్-20 ప్రపంచకప్ నిర్వహణపై కూడా ఈ పరిణామాల ప్రభావం పడే అవకాశం ఉందని అంతర్జాతీయ క్రీడా వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.




# వైభవ్‌కు వైస్ కెప్టెన్సీ.. సరైన నిర్ణయమేనా?

## దులీప్ ట్రోఫీ ఎంపికపై హర్షా భోగ్లే సందేహాలు

## 15 ఏళ్ల ఆటగాడికి నాయకత్వ బాధ్యతలపై క్రికెట్ వర్గాల్లో చర్చ

**ముంబై,** భారత యువ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీకి దులీప్ ట్రోఫీ కోసం ప్రకటించిన ఈస్ట్ జోన్ జట్టులో వైస్ కెప్టెన్ బాధ్యతలు అప్పగించడంపై క్రికెట్ వర్గాల్లో చర్చ కొనసాగుతోంది. 2026-27 దేశీయ సీజన్‌కు ఎంపికైన జట్టులో ఇషాన్ కిషన్ కెప్టెన్‌గా ఉండగా, కేవలం 15 ఏళ్ల వయసున్న వైభవ్‌ను ఉప కెప్టెన్‌గా నియమించడం విశేషంగా మారింది. ఈ నిర్ణయంపై భారత ప్రముఖ క్రికెట్ వ్యాఖ్యాత హర్షా భోగ్లే స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రెడ్‌బాల్ క్రికెట్‌లో పరిమిత అనుభవం ఉన్న ఆటగాడికి ఇంత త్వరగా నాయకత్వ బాధ్యతలు అప్పగించడం వెనుక ఉన్న ఆలోచన ఏమిటో తెలుసుకోవాలని పేర్కొన్నారు. "వైభవ్ అసాధారణ ప్రతిభ కలిగిన ఆటగాడే. కానీ ఇప్పటివరకు రెడ్‌బాల్ క్రికెట్‌లో 12 ఇన్నింగ్స్‌ల్లో 207 పరుగులు మాత్రమే చేశాడు. అతని సగటు 17.25. ఇంకా నేర్చుకునే దశలో ఉన్న ఆటగాడికి ఉప కెప్టెన్సీ అవసరమా?" అని హర్షా భోగ్లే ప్రశ్నించారు. ఆయన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఐపీఎల్‌తో పాటు అంతర్జాతీయ క్రికెట్‌లో తన ప్రతిభతో అందరి దృష్టిని ఆకర్షించిన వైభవ్ సూర్యవంశీ, అదే జోరుతో ఈస్ట్ జోన్ జట్టులో చోటు దక్కించుకున్నాడు. అయితే ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో అతడికి పరిమిత అనుభవమే ఉంది. ఇప్పటివరకు ఎనిమిది ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లు ఆడిన వైభవ్ 207 పరుగులు చేయగా, అత్యధిక స్కోరు 93గా నమోదైంది. దులీప్ ట్రోఫీలో వైభవ్ ఓపెనర్‌గా అభిమన్యు ఈశ్వరన్‌తో కలిసి ఇన్నింగ్స్ ప్రారంభించే అవకాశముంది. బౌలింగ్ విభాగంలో మహ్మద్ షమీ, ముఖేశ్ కుమార్ వంటి అనుభవజ్ఞులైన పేసర్లు జట్టుకు బలాన్నివ్వనున్నారు. వైభవ్‌కు వైస్ కెప్టెన్సీ ఇవ్వడం ద్వారా భవిష్యత్ నాయకుడిగా తీర్చిదిద్దాలనే ఉద్దేశమా, లేక అతని ప్రతిభపై సెలెక్టర్లకు ఉన్న విశ్వాసానికి నిదర్శనమా అన్న అంశంపై క్రికెట్ వర్గాల్లో చర్చ కొనసాగుతోంది. దులీప్ ట్రోఫీలో బ్యాటింగ్‌తో పాటు నాయకత్వ లక్షణాలను కూడా వైభవ్ ఎలా ప్రదర్శిస్తాడన్నది ఆసక్తికరంగా మారింది.

# టాలీవుడ్‌లో హాట్ టాపిక్.. మల్టీప్లెక్స్ బిజినెస్‌లోకి రామ్ చరణ్, ఎన్టీఆర్!



మల్టీప్లెక్స్ రంగంలోకి టాలీవుడ్ టాప్ హీరోలు రామ్ చరణ్, జూనియర్ ఎన్టీఆర్ ఎంట్రీ ఇవ్వబోతున్నారంటూ ప్రస్తుతం ఫిలిం నగర్ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఇప్పటికే అగ్ర కథానాయకులు మహేశ్ బాబు ఏఎంబీ సినిమాస్, అల్లు అర్జున్ ఏఏఏ సినిమాస్, విజయ్ దేవరకొండ ఏవీడీ సినిమాస్ రవితేజ ఏఆర్టీ సినిమాస్ పేర్లతో థియేటర్ల వ్యాపారంలో విజయవంతంగా రాణిస్తుండగా, ఇప్పుడు వారి బాటలోనే ఈ ఇద్దరు మెగా, నందమూరి హీరోలు కూడా అడుగుపెట్టాలని ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం టాలీవుడ్ స్టార్ హీరోలు కేవలం సినిమాలతోనే కాకుండా వ్యాపార రంగంలోనూ తమ సత్తా చాటుతున్నారు. ముఖ్యంగా మల్టీప్లెక్స్ బిజినెస్‌పై మన హీరోలు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు. ఇప్పటికే అగ్ర హీరోలతో మల్టీప్లెక్స్‌ల ఏర్పాటులో భాగస్వామ్యంగా ఉన్న ప్రముఖ డిస్ట్రిబ్యూషన్, ఎగ్జిబిషన్ సంస్థ ఏషియన్ సినిమాస్ తోనే రామ్ చరణ్ చేతులు కలిపినట్లు తెలుస్తోంది. హైదరాబాద్‌లో ఏఆర్సీ పేరుతో ఓ అత్యాధునిక హంగులతో కూడిన మల్టీప్లెక్స్‌ను నిర్మించేందుకు సన్నాహాలు జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. మరోవైపు యంగ్ టైగర్ ఎన్టీఆర్ సైతం ఎవరి భాగస్వామ్యం లేకుండా సొంతంగా హైదరాబాద్ లోని గచ్చిబౌలి ప్రాంతంలో ఒక ప్రీమియం మల్టీప్లెక్స్‌ను నిర్మించే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. దీనికి సంబంధించి ఇప్పటికే ఏర్పాట్లు జరుగుతున్నాయని, త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని సోషల్ మీడియాలో జోరుగా వార్తలు వినిపిస్తున్నాయి. అయితే ఈ వార్తలపై అటు రామ్ చరణ్ కానీ, ఇటు ఎన్టీఆర్ టీమ్ కానీ అధికారికంగా స్పందించాల్సి ఉంది. ఒకవేళ ఈ రూమర్స్ నిజమైతే మాత్రం బాక్సాఫీస్ వద్దే కాకుండా థియేటర్ల వ్యాపారంలోనూ టాలీవుడ్ హీరోల మధ్య పోటీ మరింత రసవత్తరంగా మారడం ఖాయం.

# తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే నటనలో అడుగుపెట్టా

### అందాల తార ప్రీతి ముకుందన్ అంతరంగం



తాను నటనని కెరీర్‌గా ఎంచుకోవడానికి తల్లిదండ్రుల ప్రోత్సాహమే కారణమని అందాల తార ప్రీతి ముకుందన్ అభిప్రాయపడింది. ఇటీవల 'బ్లాస్ట్', 'హృదయం మురళి'లాంటి చిత్రాలలో వైవిధ్యమైన పాత్రల్లో కనిపించి ఆకట్టుకుంది ప్రీతి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన మొదటి ఆడిషన్‌కు సంబంధించిన ఓ ఆసక్తికర సంగతిని పంచుకుంది. మా ఫ్యామిలీలో అందరం చదువుపైనే ఎక్కువ దృష్టి పెట్టే వాళ్లం. మా వాళ్లు చదువులో నన్ను ఎంతగా ప్రోత్సహించేవారో.. నేను నా మనసుకు నచ్చినట్టు కూడా నడుచుకోవాలని అంతే పట్టుదలతో ఉండేవారు. అందుకే కెరీర్ ప్రారంభంలో కొంత కాలం మోడలింగ్ చేశాను. 18 ఏళ్ల వయసులోనే నాకు ఓ చిత్రంలో నటించే అవకాశం వచ్చింది. అప్పుడు నటనపై నాకంత నమ్మకం లేక ఆడిషన్ ఇవ్వలేనని చెప్పేశా. కానీ మా అమ్మానాన్న 'నువ్వు ఇది ఎందుకు ప్రయత్నించకూడదని ఆడిషన్‌కు వెళ్లమని ప్రోత్సహించారు. దాంతో ఆడిషన్‌లో నా వంతు నేను ప్రయత్నించాను కానీ, ఆ పాత్ర దక్కలేదు. కానీ నా తల్లిదండ్రులు నాలో ఆత్మవిశ్వాసాన్ని నింపిన క్షణమది. చిత్రపరిశ్రమ ఓ కొత్త ప్రపంచం. మా వాళ్లకి దాని గురించి ఏ మాత్రం తెలియదు కానీ, మనసుకి నచ్చింది చేయమని చెప్పడంతోనే నా ప్రయాణం మొదలైంది. ఆ తర్వాతే నెమ్మదిగా నటన పట్ల అభిరుచి పెరిగి, సినిమాని ప్రేమించడం మొదలు పెట్టానని అంది.

# 3న అగాధ ట్రైలర్ విడుదలకు సన్నాహాలు




సీనియర్ దర్శకుడు, నిర్మాత ఎంఎస్ రాజు మరోసారి దర్శకుడిగా ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం 'అగాధ'. మిస్టికల్ డివైన్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో కామాక్షి భాస్కర్ల ప్రధాన పాత్రలో నటిస్తుండగా, ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, టీజర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచాయి. తాజాగా ఈ సినిమా ట్రైలర్ విడుదల తేదీని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ఆగస్టు 3 మధ్యాహ్నం 12 గంటలకు 'అగాధ' ట్రైలర్‌ను విడుదల చేయనున్నారు. ఈ ట్రైలర్ ద్వారా సినిమా కథ, ఆధ్యాత్మిక నేపథ్యం, మిస్టరీ ఎలిమెంట్స్‌పై మరింత స్పష్టత ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. విడుదలకు ముందే ప్రేక్షకుల్లో ఆసక్తిని మరింత పెంచేలా ట్రైలర్ ఉండబోతుందనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి. శ్రీ ఆది వరాహ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై కాశీ విశాలాక్షి బలుసు ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, అజయ్ కెఆర్ సమర్పిస్తున్నారు. కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలను ఎంఎస్ రాజు స్వయంగా నిర్వహించడం విశేషం. తన కెరీర్‌లో ఎన్నో విజయవంతమైన చిత్రాలు అందించిన ఆయన, ఈసారి విభిన్నమైన ఆధ్యాత్మిక థ్రిల్లర్‌తో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ చిత్రంలో కామాక్షి భాస్కర్లతో పాటు శ్రవణ్ రెడ్డి, ఉల్కా గుప్తా, జోవికా విజయ్ కుమార్, సిజ్జు, రోషన్, శ్రేయా రాణి రెడ్డి కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రతి పాత్రకూ కథలో ప్రత్యేక ప్రాధాన్యం ఉంటుందని చిత్రబృందం చెబుతోంది. భారీ స్థాయిలో రూపొందిన 'అగాధ' చిత్రం ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఒకేసారి విడుదల కానుండటంతో ఈ చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో తీసుకురాబోతున్నారు. ఇప్పటికే ప్రచార కార్యక్రమాలను వేగవంతం చేసిన చిత్రబృందం, ట్రైలర్ విడుదల అనంతరం మరింత దూకుడుగా ప్రమోషన్స్ నిర్వహించనుంది. మిస్టరీ, ఆధ్యాత్మికత, థ్రిల్లింగ్ అంశాల సమ్మేళనంగా తెరకెక్కిన ఈ చిత్రం ఎంఎస్ రాజుకు దర్శకుడిగా మరో విజయాన్ని అందిస్తుందా అనే ఆసక్తి సినీ అభిమానుల్లో నెలకొంది.

# దీపావళి బరిలో సూర్య 47 మూవీ

కథానాయకుడు సూర్య ఇటీవలే 'కరుప్పు' సినిమా విజయంతో తదుపరి చిత్రాల విషయంలో జోరు పెంచిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో వచ్చే నెల ఆయన... మమితా బైజు ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన 'విశ్వనాథ్ అండ్ సన్స్' సినిమాతో ప్రేక్షకుల్ని మరోసారి పలకరించనున్నారు. అయితే తాజాగా సూర్య, కథానాయిక నజ్రియా జంటగా రూపొందుతున్న 'సూర్య 47' చిత్రం కూడా విడుదల తేదీని ఖరారు చేసుకున్నట్లు తెలిసింది. 'ఆవేశం' ఫేమ్ జీతూ మాధవన్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాని చిత్రబృందం దీపావళికి విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తుందట. దీపావళికి విడుదల ఖరారైతే ఈ ఏడాది సూర్య ఖాతాలో మూడు చిత్రాలు చేరనున్నాయి. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ముస్తాబవుతున్న ఈ సినిమాలో నస్లేన్ కీలకపాత్ర పోషిస్తున్నాడు.



# వారణాసి వాయిదా ప్రచారాలకు చెక్



దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి తెరకెక్కిస్తున్న పాన్ ఇండియా మెగా ప్రాజెక్ట్ వారణాసిపై గత కొద్ది రోజులుగా సోషల్ మీడియాలో వినిపిస్తున్న వాయిదా ప్రచారాలకు ఫుల్ స్టాప్ పడింది. ఈ సినిమా ప్రకటించిన తేదీకే విడుదల కానుందని చిత్ర యూనిట్‌కు చెందిన విశ్వసనీయ వర్గాలు స్పష్టం చేసినట్లు సమాచారం. దీంతో అభిమానుల్లో నెలకొన్న సందిగ్ధతకు తెరపడింది. ప్రస్తుతం భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో 'వారణాసి' ఒకటి. సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా, గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా జోనాస్ హీరోయిన్‌గా నటిస్తుండగా, మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ ముగ్గురు స్టార్‌ల కలయికతో పాటు రాజమౌళి దర్శకత్వం కావడంతో ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల ఈ సినిమా విడుదల వాయిదా పడే అవకాశం ఉందంటూ సోషల్ మీడియాలో పలు కథనాలు వైరల్ అయ్యాయి. భారీ విజువల్ ఎఫెక్ట్స్, విస్తృత స్థాయిలో జరుగుతున్న నిర్మాణ పనుల కారణంగా విడుదల తేదీ మారొచ్చని ప్రచారం జరిగింది. అయితే చిత్ర యూనిట్ వర్గాల సమాచారం ప్రకారం అలాంటి పరిస్థితి ఏదీ లేదని, సినిమా ముందుగా ప్రకటించినట్లుగానే 2027 ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుందని తెలుస్తోంది. ప్రస్తుతం సినిమా షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పనులు ప్రణాళిక ప్రకారమే కొనసాగుతున్నాయని సమాచారం.

# రామాయణ మూవీలో డ్రెస్సింగ్‌పై సోషల్ మీడియాలో రచ్చ

బాలీవుడ్ దర్శకుడు నితీష్ తివారీ ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కిస్తున్న పౌరాణిక చిత్రం 'రామాయణం' ట్రైలర్ విడుదలైనప్పటి నుంచీ పలు అంశాలపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్నది. తాజాగా ఈ చిత్రంలో రాణి కైకేయి పాత్రలో నటిస్తున్న ప్రముఖ నటి లారా దత్తా తొలి లుక్‌పై నెటిజన్లు రకరకాల కామెంట్లు చేస్తున్నారు. త్రేతాయుగంలో సాగిన పురాణ గాథ ఆధారంగా రూపొందుతున్న ఈ సినిమాలో, లారా దత్తా ధరించిన మోడ్రన్ డిజైనర్ బ్లౌజ్, స్టైలిష్ హెయిర్‌స్టైల్ పట్ల పలువురు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. త్రేతాయుగ కాలానికి తగినట్లుగా కాకుండా, ప్రస్తుత కాలానికి తగ్గట్టుగా నీట్‌గా కుట్టిన డిజైనర్ బౌ_జ్, హెయిర్, సెలూన్ స్టైల్ హెయిర్‌స్టైల్‌తో లారా కనిపించడంపై విమర్శలు వస్తున్నాయి. త్రేతా యుగంలో ప్లెయిన్ రా సిల్క్ చీరలు, హెవీ స్టోన్ ఎంబ్రాయిడరీ, కాంట్రాస్ట్ బ్లౌజ్‌లు ఎవరూ డిజైన్ చేసేవారు? అంటూ కొందరూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. ఇక లారా దత్తా లుక్ చూస్తుంటే రామాయణంలా కాకుండా, ఏవో ఏక్తా కపూర్ టీవీ సీరియల్ షూటింగ్‌లో పాల్గొన్నట్లుగా ఉందని మరికొందరు కామెంట్ చేశారు. ఇక సినిమా మేకర్స్ తీసుకున్న ఈ సృజనాత్మక స్వేచ్ఛ, కాస్ట్యూమ్ డిజైన్ పై వస్తున్న విమర్శలపై చిత్ర యూనిట్ ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి! మహర్షి వాల్మీకి రామాయణం, తులసీదాస్ రామచరితమానస్ ఆధారంగా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి నితీష్ తివారీ దర్శకత్వం వహిస్తుండగా, నమిత్ మల్హోత్రా నిర్మిస్తున్నారు. ఈ భారీ బడ్జెట్ చిత్రంలో రణబీర్ కపూర్, యశ్, సాయి పల్లవి, రవి దూబే, అరుణ్ గోవిల్, వివేక్ ఒబెరాయ్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా 2026 దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది.




Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com